జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WARANGAL EDITION

వరంగల్ మంగళవారం 23 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 140 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35559

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ప్రత్యేక దినాలులి: అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం, ఐక్యరాజ్యసమితి పబ్లిక్ సర్వీస్ డే, సూర్య చంద్రుల సమయాలు, సూర్యోదయం : 5:27 సూర్యాస్తమయం : 6:31 , చంద్రోదయం: 1:07 చంద్రాస్తమయం : 1:07 పంచాంగం తిథి : శుద్ధ నవమి రా. 7:32 వరకు, తర్వాత దశమి, నక్షత్రం : హస్త మ. 3:22 వరకు, తర్వాత చిత్త, యోగం : వరీయాన్ మ. 2:06 వరకు, తర్వాత పరిఘ, కరణం: బాలవ ఉ. 7:31 వరకు, తర్వాత కౌలవ రా. 7:32 వరకు, తర్వాత తైతుల

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గూడూరు లో టిఆర్ఎస్ పార్టీ జెండా గద్యను ధ్వంసం చేయించిన అధికార పార్టీ ఎమ్మెల్యే



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి, నినాదాల మధ్య పార్టీ జెండాను ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ... తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లాలో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని ఈ తరుణంలో ఇనుగుర్తి మహబూబాబాద్ జిల్లాలో జండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని. కానీ గూడూరు మండలంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అనుచరులు అధికార పార్టీ నాయకులు ఆ గూడూరు మండలంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఉండకూడదనే కక్షపూరితతో పార్టీ జెండా గద్యను ధ్వంసం చేశారని మండిపడ్డారు.

## ఉద్యోగుల ఆరోగ్యమే సేవల సామర్థ్యానికి పునాది




- ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు
- 200 మంది అధికారులు, ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

- లారీ ఢీకొట్టడంతో
- విధుల్లోనే డీటీవో వెంకన్న దుర్మరణం
- నెల కూడా పూర్తి కాకముందే విధుల్లోనే ముగిసిన జీవితం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

## మృత్యు శకటంగా మారిన బొగ్గు లారీ



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 22** మృత్యు శకటంగా మారిన బొగ్గు లారీ ఢీకొట్టడంతో విధుల్లో ఉన్న భూపాలపల్లి డీటీవో వెంకన్న దుర్మరణం చెందారు.భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చెల్పూర్ ఆర్టీవో కార్యాలయం సమీపంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జిల్లా ఇన్‌ఛార్జ్ డీటీవో వెంకన్న అక్కడికక్కడే మృతిచెందారు. విధి నిర్వహణలో ఉన్న అధికారిని అతివేగంగా వచ్చిన బొగ్గు లారీ ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో రవాణా శాఖలో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది.పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం డీటీవో వెంకన్న సోమవారం ఉదయం కర్కపల్లి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సరైన పత్రాలు లేని ఒక హార్వెస్టర్ వాహనాన్ని సీజ్ చేసి, చెల్పూర్ ఆర్టీవో కార్యాలయానికి తరలించారు. కార్యాలయం సమీపంలో తన కారును రోడ్డుపక్కన నిలిపి, సీజ్ చేసిన వాహనాన్ని లోపలికి పంపించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.అదే సమయంలో భూపాలపల్లి వైపు నుంచి అతివేగంగా వచ్చిన బొగ్గు లారీని గమనించిన వెంకన్న, తన సిబ్బందితో కలిసి దానిని ఆపేందుకు ప్రయత్నించారు అయితే లారీ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో, ముందుగా హార్వెస్టర్‌ను, ఆపై పార్క్ చేసి ఉన్న డీటీవో కారును ఢీకొట్టి, చివరికి వెంకన్నపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో లారీ చక్రాలు ఆయనపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలపాలైన వెంకన్న ఘటనాస్థలంలోనే మృతి చెందారు.సమాచారం అందుకున్న గణపురం సిఐ కరుణాకర్ రావు ఎస్ఐ బొరగల అశోక్ లు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నెల కూడా గడవకముందే విషాదం వెంకన్న ఈ నెల 4వ తేదీన జగిత్యాల జిల్లా నుంచి బదిలీపై వచ్చి ఇక్కడ ఇన్‌ఛార్జ్ డీటీవోగా బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరి నెల రోజులు కూడా గడవకముందే ఈ ప్రమాదం జరగడం సహచరులను తీవ్రంగా కలచివేసింది. ప్రస్తుతం హన్మకొండలో నివసిస్తున్న ఆయన, త్వరలో కుటుంబంతో భూపాలపల్లికి మారాలని భావించినట్లు సమాచారం. అంతలోనే ఈ విషాదం చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, అధికారుల సంతాపం డీటీవో వెంకన్న మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ



సిరి శెట్టి సంకీర్త్ లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకుని, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# నెంబర్ ప్లేట్‌కు బదులుగా డిజిగ్నేషన్ బోర్డు...

**నిబంధనలు ఉల్లంఘించిన ములుగు జిల్లాలో ఓ జిల్లా అధికారి..?**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో ఓ జిల్లా స్థాయి అధికారి హోదా పేరుతో అధికార వాహనంపై నెంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించకుండా డిజిగ్నేషన్ బోర్డుతో కవర్ చేసి తిరుగుతున్న ఘటన ములుగు జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. ములుగు జిల్లాలో ఓ జిల్లా స్థాయి అధికారి నిబంధనలు ఉల్లంఘించి వాహనంలో ప్రయాణించడంపై సామాన్య ప్రజలు ముక్కున వేలేసు కుంటున్నారు.సంబంధిత అధికారి డిఆర్డిఓ విభాగానికి చెందినవారని స్థానికులు చెబుతున్నారు.వాహనంపై ముందు భాగంలో సాధారణంగా ఉండాల్సిన రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ స్థానంలో "ఐ=ఐూ / ఐ=ఐూా వీఖూఖ+ఖ" అని ఎరుపు బోర్డు అమర్చడం గమనార్హం.ఇది మోటార్ వెహికిల్స్ చట్టానికి విరుద్ధమని నిపుణులు పేర్కొంటున్నారు.

**మోటార్ వెహికిల్స్ యాక్ట్ నిబంధనలు ఇలా..**

మోటార్ వెహికిల్స్ యాక్ట్ ప్రకారం ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ నెంబర్ స్పష్టంగా కనిపించాలి,నెంబర్ ప్లేట్‌ను కప్పివేయడం లేదామార్చడం చట్టరీత్యా నేరం.ప్రభుత్వ అధికారులు కూడా ఈ నిబంధనలకు అతీతులు కారని,నిబంధనలు పాటించవలసిన జిల్లా స్థాయి అధికారి ఇలా నిబంధనలను తుంగలో తొక్కడంపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

**వైట్ ప్లేట్ వాహనంపై వివాదం**

డిఆర్డిఓ పేరుతో సంబంధిత అధికారి ఉపయోగిస్తున్న వాహనం వైట్ నెంబర్ ప్లేట్ (ప్రైవేట్ వాహనం)కలిగి ఉండటం,అధికారిక విధుల కోసం,ముఖ్యంగా ఫీల్డ్ విజిట్స్ కోసం,ప్రభుత్వం ఇచ్చే వెహికల్ అలవెన్స్ పొందాలంటే ఎల్లో నెంబర్ ప్లేట్(టాక్సీ వాహనం) వాడాల్సి ఉండగా వైట్ ప్లేట్ వాహనాన్ని ఉపయోగించడం ద్వారా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ ప్రజలు చిన్న తప్పు చేసినా జరిమానాలు వేస్తారు.కానీ అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు,రవాణా శాఖ దృష్టి సారించి, వాహనంపై ఉన్న నెంబర్ ప్లేట్ వ్యవహారాన్ని విచారించాలని,నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,వాస్తవానికి నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనంలో డిఆర్డీఓ ఉన్నాడా..లేక ఆ పేరుతో మరెవరైనా ఆ కారులో ప్రయానిస్తున్నారా..? అనేది ఉన్నత అధికారుల విచారణలో తెలియాల్సి ఉంది.

# కే జి కే స్ ఎంవీ రమణకు మాతృవియోగం

**అంతిమ యాత్రలో పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్**

**తల్లిని కోల్పోవడం జీవితంలో అత్యంత విషాదకరమైన క్షణం- సమ్మిగౌడ్ చిలువేరు**

**కమలమ్మ పవిత్ర ఆత్మ కి శాంతి చేకూరాలని రాష్ట్ర, జిల్లా ప్రముఖుల నివాళి..**




**కేసముద్రం, జూన్ 22 (ప్రజాజ్యోతి):**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో కేజీకేఎస్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర అన్ని కుల సంఘాల కన్వీనర్ మేకపోతుల వెంకటరమణ (ఎంవీ రమణ) మాతృమూర్తి మేకపోతుల కమలమ్మ అంత్యక్రియలు ఆమె సొంత భూమిలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విషాద వాతావరణంలో నిర్వహించారు. సుప్రజ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కమలమ్మ కన్నుమూసిన విషయం తెలిసిన వెంటనే మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ చిలువేరు వారి కుటుంబంతో ఉన్న అనుభందాన్ని గుర్తుచేసుకొని ఆవేదధన వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. సోమవారం ఉదయం గొల్లచర్ల చేరుకొని ఎం వి రమణ తల్లీ కమలమ్మ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన సమ్మిగౌడ్ వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని వేడుకున్నారు ..ఈ సందర్భంగా మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ జన్మనిచ్చి, పెంచి, జీవితానికి మార్గదర్శకురాలైన తల్లిని కోల్పోవడం ఏ బిడ్డకైనా భరించలేని వేదన అని పేర్కొన్నారు. తల్లి ప్రేమ, త్యాగం, ఆప్యాయతలకు ప్రపంచంలో ప్రత్యామ్నాయం లేదని, మాతృమూర్తి లేని లోటు జీవితాంతం వెంటాడుతుందని అన్నారు. కుటుంబాన్ని ఏకతాటిపై నిలబెట్టి పిల్లల భవిష్యత్తు కోసం తన జీవితాన్నే అంకితం చేసిన కమలమ్మ మరణం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్థాయి నుండి ఈరోజు,రాష్ట్ర స్థాయి వరకు ఎం వి రమణ ఎదుగుదల లో తన తల్లి గారి తోడ్పాటు ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు..ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సుప్రజ హాస్పిటల్ ఎండీ విజయ్ కుమార్ గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌడ సంఘాల అధ్యక్షులు ఐలి వెంకన్న, విజయకుమార్, గోపా రాష్ట్ర అధ్యక్షులు సాయన్న గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, సమ్మెట వెంకన్న, గొర్రె వెంకన్న, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు గౌని వెంకన్న, యమగాని వెంకన్న, బబ్బురు ఉప్పలయ్య, మోడెం వెంకటేశ్వర్లు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ కుల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కేజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాతృమూర్తి కమలమ్మకు నివాళులు అర్పించారు.

# మృత్యు శకటంగా మారిన బొగ్గు లారీ

**లారీ ఢీకొట్టడంతో**

**విధుల్లోనే డీటీవో వెంకన్న దుర్మరణం**

**నెల కూడా పూర్తి కాకముందే విధుల్లోనే ముగిసిన జీవితం**

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**





**గణపురం ప్రజాజ్యోతి జూన్ 22** మృత్యు శకటంగా మారిన బొగ్గు లారీ ఢీకొట్టడంతో విధుల్లో ఉన్న భూపాలపల్లి డీటీవో వెంకన్న దుర్మరణం చెందారు.భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చెల్పూర్ ఆర్టీవో కార్యాలయం సమీపంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జిల్లా ఇన్‌ఛార్జ్ డీటీవో వెంకన్న అక్కడికక్కడే మృతిచెందారు. విధి నిర్వహణలో ఉన్న అధికారిని అతివేగంగా వచ్చిన బొగ్గు లారీ ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో రవాణా శాఖలో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది.పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం డీటీవో వెంకన్న సోమవారం ఉదయం కర్కపల్లి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సరైన పత్రాలు లేని ఒక హార్వెస్టర్ వాహనాన్ని సీజ్ చేసి, చెల్పూర్ ఆర్టీవో కార్యాలయానికి తరలించారు. కార్యాలయం సమీపంలో తన కారును రోడ్డుపక్కన నిలిపి, సీజ్ చేసిన వాహనాన్ని లోపలికి పంపించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.అదే సమయంలో భూపాలపల్లి వైపు నుంచి అతివేగంగా వచ్చిన బొగ్గు లారీని గమనించిన వెంకన్న, తన సిబ్బందితో కలిసి దానిని ఆపేందుకు ప్రయత్నించారు అయితే లారీ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో, ముందుగా హార్వెస్టర్‌ను, ఆపై పార్క్ చేసి ఉన్న డీటీవో కారును ఢీకొట్టి, చివరికి వెంకన్నపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో లారీ చక్రాలు ఆయనపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలపాలైన వెంకన్న ఘటనాస్థలంలోనే మృతి చెందారు.సమాచారం అందుకున్న గణపురం సిఐ కరుణాకర్ రావు ఎస్ఐ బొరగల అశోక్ లు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నెల కూడా గడవకముందే విషాదం వెంకన్న ఈ నెల 4వ తేదీన జగిత్యాల జిల్లా నుంచి బదిలీపై వచ్చి ఇక్కడ ఇన్‌ఛార్జ్ డీటీవోగా బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరి నెల రోజులు కూడా గడవకముందే ఈ ప్రమాదం జరగడం సహచరులను తీవ్రంగా కలచివేసింది. ప్రస్తుతం హన్మకొండలో నివసిస్తున్న ఆయన, త్వరలో కుటుంబంతో భూపాలపల్లికి మారాలని భావించినట్లు సమాచారం. అంతలోనే ఈ విషాదం చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, అధికారుల సంతాపం డీటీవో వెంకన్న మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకుని, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 18 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది.

మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్



**నర్సంపేట జూన్ 22 (ప్రజా జ్యోతి )**నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఓర్వలేక అనవసర వివాదాలకు తెర లేపుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతుల విద్యుత్ సమస్యలు, గ్రామీణ మౌలిక వసతులను విస్మరించిన నాయకులు ఇప్పుడు సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వ్యతిరేకించడం విడ్డూరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషితో ఆరు సబ్ స్టేషన్లు మంజూరై రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించే దిశగా చర్యలు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఇప్పల తండలో ప్రతిపాదిత సబ్ స్టేషన్ వల్ల రైతులకు లో-వోల్టేజ్ సమస్యలు తీరడంతో పాటు పలు గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందన్నారు.శీతల భవాని గుడి పేరుతో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.గుడి పక్కనే స్మశాన వాటిక,డంపింగ్ యార్డ్ ఏర్పాటైనప్పుడు మౌనంగా ఉన్న వారికి ఇప్పుడు మాత్రమే గుడి గుర్తుకు రావడం రాజకీయ స్వార్థానికి నిదర్శనం అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి తీరుతామని గుడి పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని అన్నారు.

## జిల్లాలో ఘోర ప్రమాదం..

బొగ్గు లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి మృతి

వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ప్రమాదం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. వాహనాలు తనిఖీ చేస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారిని లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.వెంకన్న విధుల్లో భాగంగా సోమవారం ఉదయం వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ లారీ స్పీడుగా వచ్చి నేరుగా ఆర్టీవోను ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు జిల్లా రవాణా శాఖ అధికారిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారి మృతి తో జిల్లాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇంతకుముందు భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ సంధాని ఇటీవలె జగిత్యాల జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో సేవలందించిన వెంకన్న భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ క్రమంలోనే ఇలాంటి విషాదకర ఘటన చోటు చేసుకోవడం పలువురి హృదయాలను కదిలింపజేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ మహోత్సవం

**నర్సంపేట జూన్ 22 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణము లోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉత్తర నక్షత్ర 17వ జన్మదిన వేడుకలు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా పడిపూజ మహోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాధవ శంకర్ మాట్లాడుతూ ఇప్పటికీ 17 జన్మదిన వసంతాలు ఉత్తరా నక్షత్రంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా పడిపూజ మహోత్సవంతో మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం భక్తుల ఆదరణ అభిమానం అని తెలుపుతూ వరంగల్ వాస్తవ్యులు దేశు సంపత్ రాధిక దంపతులు పూర్తిస్థాయిలో పడిపూజ మహోత్సవం లో పాల్గొనగా ఆలయ అర్చకులు శివాంకిత్ ఫాన్స్ బృందం గురుస్వాములు పడిపూజ అలంకరణ ఏర్పాటు చేయగా ఆలయ అధ్యక్షులు జ్యోతి ప్రజలను తో గణపతి పూజ మొదలుకొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు నిర్వహించగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతం 18 కలశాల గంగాభిషేకం,చందనం విభూతి పాలు నెయ్యి తేనే పెరుగు లతో అభిషేకం నిర్వహించగా స్వామి వారిని పల్లకిలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ పదినిమిట్టాంబడి పై జ్యోతులు వెలిగిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించారు.జూలై 19 సంధ్యా పంచమి ఆదివారం అయ్యప్ప స్వామికి 18వ జన్మ దిన వేడుక నిర్వహణలో ప్రధాన జ్యోతి ప్రజ్వాలనలో భక్తులందరూ పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ పడిపూజ బాధ్యులకు ఆలయం నుండి ఘనంగా సత్కరించి భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్ కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు చంద్రశేఖరం,ఇరుకుల్ల వీరలింగం, పబ్బా రమేష్, దుబ్బా రమేష్, చెకిలం కృష్ణమూర్తి, శ్రీరాముల శంకరయ్య, శ్రీరాం కిరణ్, ఇరుకుల్లా శ్రీనివాస్,వజినేపల్లి శ్రీనివాస్,పాలకుర్తి శ్రీనివాస్ అనంతుల రామనారాయణ,దొడ్డ వేణు మనోహర్ ఆకుల ప్రభాకర్ మల్యాల రాజు ప్రవీణ్ ప్రతాపని శ్రీకాంత్ స్వాతి, సైఫా రవి సౌందర్య,గురుస్వాములు సంజీవరావు నాగరాజు,భజన బృందం,ఆలయ మేనేజర్ దేశి రాము ఆలయ కమిటీ బృందంతో మహిళలు భక్తులు,పాల్గొనడం జరిగింది.

# విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

- రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ
- మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న..



**కేసముద్రం,జూన్22(ప్రజాజ్యోతి):** కేసముద్రం మండల రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో నేటి నుంచి విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న తెలిపారు.ఈ మేళాలో ప్రభుత్వం బోనస్ అమలు చేస్తున్న బీపీటీ-5204,హెచ్ఎంటీ సోనా,జై శ్రీరామ్, కేఎన్ఎం-1638, ఆర్ఎన్ఆర్-15048, డబ్ల్యూజీఎల్-44,కేఎన్ఎం-7715 వరి రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా వివిధ పప్పుధాన్యాలు,కూరగాయల విత్తనాలు,నానో యూరియా,నానో డీఏపీతో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు కూడా రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు,వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించనున్నందున మండల రైతులందరూ విత్తన మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ



**కేసముద్రం ,జూన్ 22 (ప్రజాజ్యోతి):** కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలు సుభిక్షంగా ఉండాలని సోమవారంనాడు ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధి ఉప్పరపల్లి రోడ్ లో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు గణపతి హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేసముద్రం ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

# పైన పటారం ... లోన లొటారం...!

ప్రమాదకరంగా వాటర్ ట్యాంక్..
వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు...
ప్రభుత్వాలు మారిన ఫలితం శూన్యం...





**కేసముద్రం, జూన్ 22 (ప్రజాజ్యోతి):** కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో పాత వాటర్ ట్యాంక్ స్లాపు పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం గ్రామంలో 23 ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ , ఈ వాటర్ ట్యాంకర్ శుభ్రం చేసేందుకు గతంలో గ్రామపంచాయతీ కార్మికులు పైకి వెళ్ళగా థాంక్యూ పై కప్పు మొత్తం కూలిపోవడం జరిగిందని దీంతో గ్రామపంచాయతీ కార్మికులు కూలిన సిమెంట్ పెచ్చులను తొలగించి శుభ్రం చేయడం జరిగిందని, ఇదిలా ఉండగా గతంలో ఇది ట్యాంకుకు పైకప్పు తిరుగుతున్నట్లుగా గుర్తించిన పట్టించుకోకుండా గత ప్రభుత్వంలో వాటర్ ట్యాంకుకు కొత్తగా కలర్స్ వేసి మిషన్ భగీరథ పథకం ద్వారా మంజూరు అయినా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టకుండా కలెక్షన్స్ ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం త్రాగునీటి భావిద్వారా, మిషన్ భగీరథ ద్వారా ఇదే వాటర్ ట్యాంక్ లో నీటిని విలువచేసి గ్రామంలోని ఇంటింటికి మీరు సరఫరా చేస్తున్నా తరుణంలో వాటర్ ట్యాంక్ కి పై కప్పు పూర్తి స్థాయిలో లేకపోవడంతో వర్షాకాలంలో వర్షం నీరు , బావి కలుషితం అయ్యి ప్రజలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, గతంలో వాటర్ ట్యాంక్ లో కలిసే నీరు మరుగు నీరు ఉండడంతో ప్రజలు చర్మ సంబంధిత వ్యాధుల వలన అనారోగ్య పరిస్థితులు ఎదుర్కోవడం జరిగిందని ,వాటర్ ట్యాంక్ ను గురించి గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నూతన ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నిరంతరం శ్రమిద్దాం.. అభివృద్ధి సాధిద్దాం..

ఉప సర్పంచ్ ల మండల ఫోరం అధ్యక్షులు" తాళ్ల పల్లి వెంకన్నగౌడ్ "
ఏకగ్రీవంగా ఎన్నికైన తాళ్లపల్లి వెంకన్నగౌడ్.

**నెల్లికుదురు, జూన్ 22,(ప్రజా జ్యోతి):** నిరంతరం శ్రమించి గ్రామాలఅభి వృద్ధికి



పాటుపడాలని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు తాళ్లపల్లి వెంకన్న స్పష్టం చేశారు. సోమవారంనెల్లికుదురు మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా తాళ్లపల్లి వెంకన్న ఏకగ్రీవ ఎన్నుకొన్నారు. నెల్లికుదురు మండల ఉప సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా రాష్ట్ర జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల ఉప్పలయ్య, గౌరవ అధ్యక్షులు మంచాల వెంకన్న ఆధ్వర్యంలో తాళ్లపల్లి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. మండల కేంద్రంలో నిర్వ హించిన ఉప సర్పంచుల సమావేశంలో అందరి మద్ద తుతో ఎన్నికైన నూతన అధ్యక్షులు తాళ్లపల్లి వెంకన్న గౌడ్ మాట్లా డుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మండలంలోని ఉప సర్పం చులందరికీ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేస్తు . మండ లంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల సాధన కోసం అందరినీ కలుపుకొని నిరంతరం శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు. లినూతన ఉప సర్పంచ్ ల ఫోరం మండల కమిటీ వీరే.. మండల అధ్యక్షులుగా తాళ్లపల్లి వెంకన్న గౌడ్(మేచరాజుపల్లి), ఉపాధ్యక్షులుగా షేర్, నవీన్ రెడ్డి. మండలప్రధాన కార్యదర్శి కొమ్మనిబోయిన మల్లయ్య (మునిగలవీడు)కోశాధికారి, గుండెపాక ఎల్లమ్మ (వావిలాల), గౌరవ అధ్యక్షులు కర్నె వెంకన్న,(రామన్న గూడెం), గౌరవ సలహా దారులు గుగ్లోత్ సంతోష్,( రాత్తిరం తండా)వర్కింగ్ ప్రసిడెంట్ అరె తరుణ్,(రావిరాల)ఏకగ్రీవంగా ఏన్నుకొన్నారు. ఈ కార్య క్రమంలో మండలంలోని ఉప సర్పంచులుజలక ఎల్లయ్య,రామగిరి సుమన్ రమేష్, బాలకృష్ణ,స్థానిక ప్రజాప్రతినిధులు నాయ కులు పాల్గొని వెంకన్న గౌడ్ కుశుభా కాంక్షలు తెలియజేశారు.

# అందరికి అందుబాటులో యూరియా..

మండల వ్యవసా యం అధికారి భూక్య మహేందర్.
విత్తన మేళాకు రైతులకు ఆహ్వానం.
రైతు వేదిక లో ఆలేరు,నెల్లికుదురు,చిన్ననాగరం రైతు వేదికల ద్వారా విత్తనాలు పంపిణీ.



నెల్లికుదురు. జూన్ 22,(ప్రజాజ్యోతి):మండలంలోని రైతులందరికి అందు బాటులో యూరియా అందించానున్నట్లు మండల వ్యవసాయ అధికారి భూక్య వెంకన్న స్పష్టం చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ,మండలంలోని రైతులందరికీ,రైతులకు నాణ్యమైన విత్తనాలు, పప్పుధాన్యాల విత్తనాలు ఆధునిక ఎరువుల విని యోగంపై అవగాహన కల్పించుటకు విత్తన మేళా (సీడ్ మేళా ) ఈ నెల 23 తేదీనుండి 30 తేదివరకు వరకు నిర్వహించనున్నట్లు. ఈ విత్తన మేళాలో ప్రభు త్వంప్రకటించిన బీపీటీ 5204,హెచ్ ఎంటీ సోనా, జైశ్రీరామ్,కెఎన్ ఎం 1638,ఆర్ ఎన్ ఆర్ 15048,
డబ్ల్యూ జి ఎల్ 44,
కెఎన్ మ్ 7715,వరి ధాన్యాలకు మాత్రమే బోనస్ ప్రకటించిందని
పప్పుధాన్యాల,అప్ప రాలు,కూరగాయలు విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ తదితర వ్యవసాయ ఉత్పత్తులు కూడా రైతులకు అందుబాటులో ఉంటాయని రైతులు ఎలాంటి అపోహలకు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వ హించబడున్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాకు హాజరై అవసరమైన విత్తనాలు వ్యవసాయ ఉత్పత్తులను పొందగలరని కోరారు.

# సాంకేతికతతో విద్యాబోధన అందించాలి

పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్



**తొర్రూరు, జూన్ 22 ( ప్రజా జ్యోతి )** సాంకేతికతను వినియోగించుకొని విద్యాబోధన అందించాలని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు.ఇటీవల కాకిరాల హరిప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమారం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు సుమారు రూ.2 లక్షల విలువచేసే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డులను హరిప్రసాద్ వితరణ చేశారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆ డిజిటల్ ప్యానెల్ బోర్డును ఎంఈఓ బుచ్చయ్య తో కలిసి ప్రారంభించారు.పాఠశాల హెచ్ఎం కె అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కాకిరాల మాట్లాడుతూ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో ఉపాధ్యాయులు డిజిటల్ విధానంలో పాఠాలు బోధిస్తున్నారని, దీనివల్ల విద్యార్థులు ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. ఉపాధ్యాయులు టచ్ స్క్రీన్ ఆధారిత బోర్డు ద్వారా (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డు) విద్యార్థులు బోధన చేయాలని సూచించారు. ప్రతీ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను విద్యార్థులకు అందుబాటులో ఉం డేలా చూడాలన్నారు. డిజిటల్ బోధనతో విద్యార్థులకు పాఠాలపై ఆసక్తి, ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు.స్మార్ట్ క్లాస్‌ల ద్వారా నూతన విషయాలను నేర్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఊరు బడిని కాపాడుకునేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీనిచ్చారు. పాఠశాలల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలు మంజూరి చేస్తున్నాడని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమారం సర్పంచ్ కె .లింగమూర్తి, ఉప సర్పంచ్ గాంధారి రామచంద్రు, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన ప్రభాకర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ, అమ్మ పాఠశాల చైర్ పర్సన్ టి. మౌనిక, వార్డు సభ్యులు కె. రాజు, శ్రీలత, దామోదర్ గౌడ్, సమ్మక్క, వెంకన్న,దర్గయ్య, రజిని, నరేష్ యాదవ్, స్థానికులు కె సహదేవ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వహణలో మెనూ పాటించాలి

**తొర్రూరు, జూన్ 22 ( ప్రజా జ్యోతి )**మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సోమవారం శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రధానోపాధ్యాయులను మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని, పరిశుభ్రమైన పరిసరాలలో సుచికరంగా, రుచికరంగా మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు ప్రేమతో వడ్డించాలని కోరారు. ప్రతినెల మొదటి వారంలోనే మధ్యాహ్న భోజన బిల్లులు నిర్వాహకులకు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాజా కూరగాయలను మాత్రమే వంటకు ఉపయోగించాలని, వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శు ద్ధమైన నీటితోనే బియ్యం కూరగాయలను శుభ్రపరచాలని తెలియజేశారు. వారానికి మూడు రోజులు కోడిగుడ్లు మూడు రోజులు రాగి జావా తప్పనిసరిగా వడ్డించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ, పోగు శ్రీనుబాబు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బి వెంకటేశ్వరరావు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. ఓ నిండు ప్రాణానికి ముప్పు

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. రైతు పాలిట శాపంగా మారిన వైనం..
విద్యుత్ షాక్ సర్క్యూట్ ప్రమాదం..



**కేసముద్రం ,జూన్ 22 (ప్రజాజ్యోతి):**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతు పాలిట శాపంగా మారిన వైనం నెలకొంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన కథనం ప్రకారం కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ పంచాయతీ శివారు లోని బోడగుట్ట తండాలో గుగులోత్ యాకూబ్(32) అనే వ్యక్తి కి 11 కేవీ వైర్లు తగిలి విద్యుత్ శాక్ కు గురయ్యారు.పరిస్థితి విషమం... ఆదివారం వైర్లు తెగి పడితే విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరించండతో సోమవారం తన సొంత చేనులో విత్తనాలకు మీరు పారిస్తున్న తరుణంలో రైతుకు విద్యుత్ తీగలు తగిలి షాక్ కుగురయ్యారని...అధికారుల నిర్లక్ష్యం వలన ఓ నిండు ప్రాణం అయోమయ పరిస్థితిలో విషమించడంతో అంబులెన్స్ లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ మహోత్సవం



నర్సంపేట జూన్ 22 (ప్రజా జ్యోతి) నర్సంపేట పట్టణము లోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉత్తర నక్షత్ర 17వ జన్మదిన వేడుకలు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా పడిపూజ మహోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాధవ శంకర్ మాట్లాడుతూ ఇప్పటికీ 17 జన్మదిన వసంతాలు ఉత్తరా నక్షత్రంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా పడిపూజ మహోత్సవంతో మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం భక్తుల ఆదరణ అభిమానం అని తెలుపుతూ వరంగల్ వాస్తవ్యులు దేశు సంపత్ రాధిక దంపతులు పూర్తిస్థాయిలో పడిపూజ మహోత్సవం లో పాల్గొనగా ఆలయ అర్చకులు శివాంకిత్ ఫాన్స్ బృందం గురుస్వాములు పడిపూజ అలంకరణ ఏర్పాటు చేయగా ఆలయ అధ్యక్షులు జ్యోతి ప్రజలను తో గణపతి పూజ మొదలుకొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు నిర్వహించగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతం 18 కలశాల గంగాభిషేకం,చందనం విభూతి పాలు నెయ్యి తేనే పెరుగు లతో అభిషేకం నిర్వహించగా స్వామి వారిని పల్లకిలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ పదినిమిట్టాంబడి పై జ్యోతులు వెలిగిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించారు.జూలై 19 సంధ్యా పంచమి ఆదివారం అయ్యప్ప స్వామికి 18వ జన్మ దిన వేడుక నిర్వహణలో ప్రధాన జ్యోతి ప్రజ్వాలనలో భక్తులందరూ పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ పడిపూజ బాధ్యులకు ఆలయం నుండి ఘనంగా సత్కరించి భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్ కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు చంద్రశేఖరం,ఇరుకుల్ల వీరలింగం, పబ్బా రమేష్, దుబ్బా రమేష్, చెకిలం కృష్ణమూర్తి, శ్రీరాముల శంకరయ్య, శ్రీరాం కిరణ్, ఇరుకుల్లా శ్రీనివాస్,వజినేపల్లి శ్రీనివాస్,పాలకుర్తి శ్రీనివాస్ అనంతుల రామనారాయణ,దొడ్డ వేణు మనోహర్ ఆకుల ప్రభాకర్ మల్యాల రాజు ప్రవీణ్ ప్రతాపని శ్రీకాంత్ స్వాతి, సైఫా రవి సౌందర్య,గురుస్వాములు సంజీవరావు నాగరాజు,భజన బృందం,ఆలయ మేనేజర్ దేశి రాము ఆలయ కమిటీ బృందంతో మహిళలు భక్తులు,పాల్గొనడం జరిగింది.

# రైతులకు అండగా జిల్లా గ్రంధాలయ చేర్మెన్ మారుజోడు రాంబాబు



రఘునాథపల్లి, జూన్ 22 ( ప్రజాజ్యోతి) ఈరోజు రఘునాథపల్లి మండలం గబ్బేట గ్రామంలో రైతులు కెనాల్ కాలువ దాటి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న రైతులు రాంబాబు అన్న ని కలవడం జరిగింది. రైతుల బాధను తెలుసుకుని వెంటనే కెనాల్ కాల్వ దగ్గరికి వెళ్లి పరిస్థితి చూడడం జరిగింది.పరిస్థితిని చూసి వెంటనే కెనాల్ కెనాల్ కాంట్రాక్టర్కి ఫోన్ చేసి కెనాల్ దగ్గరికి పిలిపించి వెంటనే పైపులు వేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పడం జరిగింది. కాంట్రాక్టర్ అన్న మాట విని రెండు రోజులలో పని పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. వెంటనే పనులు పూర్తి చేస్తామని చెప్పడంతో రైతులు మారుజోడు రాంబాబు అన్న కి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, పేర్ని రవి, గబ్బేట గ్రామ సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్, మరియు యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్, వార్డ్ నెంబర్లు తాలపెల్లి అశోక్, మహేష్ గౌడ్, జెట్టిపోయిన సమ్మయ్య, పెండల సత్యనారాయణ, అనిల్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# వార్డు సభ్యులకు ఓరియంటేషన్ శిక్షణ..

- గ్రామాభివృద్ధిపై అవగాహన



మరిపెడ,జూన్22(ప్రజాజ్యోతి)మరిపెడ మండలం పురుషోత్త మాయగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో సోమవారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పాల్గొని వార్డు సభ్యులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వార్డు సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ సోమ్లాల్,ట్రైనర్లు రామోజీ,దేవయ్య గ్రామపంచాయతీల పరిపాలన,వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, గ్రామసభల నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అరుణ్ జ్యోతి,వినోద్, ఉమేష్,రాజేంద్ర ప్రసాద్,కంప్యూటర్ ఆపరేటర్లు ఉమా, ఉమేష్,మునీర్‌తో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుంచి విత్తన మేళా..

- రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ



మరిపెడ,జూన్22(ప్రజాజ్యోతి)మరిపెడ మండల రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో నేటి నుంచి విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వీరా సింగ్ తెలిపారు.ఈ మేళాలో ప్రభుత్వం బోనస్ అమలు చేస్తున్న బీపీటీ-5204,హెచ్ఎంటీ సోనా,జై శ్రీరామ్, కేఎన్ఎం-1638, ఆర్ఎన్ఆర్-15048, డబ్ల్యూజీఎల్-44,కేఎన్ఎం-7715 వరి రకాలవిత్తనాలురైతులకుఅందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా వివిధ పప్పుధాన్యాలు,కూరగాయల విత్తనాలు,నానో యూరియా,నానో డీఏపీతో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు కూడా రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు,వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించనున్నందున మండల రైతులందరూ విత్తన మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# యువ పర్వతారోహకుడు యశ్వంత్‌కు ఘన స్వాగతం..

**మరిపెడ,జూన్22(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం భూక్యతండ గ్రామపంచాయతీకి చెందిన యువ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ నాయక్ తన తాజా పర్వతారోహణ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి సోమవారం స్వగ్రామానికి చేరుకోగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.డప్పుల మోతలు,హర్షధ్వానాల మధ్య పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి ఆత్మీయంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు భూక్య రామ్మూర్తి,జ్యోతిలను కూడా గ్రామ పెద్దలు,యువకులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా భూక్య యశ్వంత్ నాయక్ మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే పర్వతారోహణపై ఆసక్తితో అనేక సాహసయాత్రలను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.తన విజయాల వెనుక తల్లిదండ్రులు ,గురువులు,గ్రామ ప్రజల ప్రోత్సాహం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఇప్పటివరకు భారతదేశంలోని 13 రాష్ట్రాల్లోని ప్రముఖ పర్వత శిఖరాలను అధిరోహించినట్లు తెలిపారు.అలాగే ఆఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, యూరప్‌లోని మౌంట్ ఎల్బ్రస్, ఆస్ట్రేలియాలోని మౌంట్ కొసియుస్కో, హిమాచల్ ప్రదేశ్‌లోని మౌంట్ యునామ్ ,లడఖ్‌లోని కాంగ్ యత్సే-2, అరుణాచల్ ప్రదేశ్‌లోని మౌంట్ గోరిచెన్ వంటి ప్రసిద్ధ శిఖరాలను విజయవంతంగా అధిరోహించినట్లు వెల్లడించారు.హర్ శిఖర్ పర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈశాన్య భారత రాష్ట్రాల అత్యున్నత శిఖరాలపై జాతీయ జెండాను ఎగురవేసిన ఘనత కూడా తనకు దక్కిందన్నారు.ఇటీవల లడఖ్‌లోని 6,125 మీటర్ల ఎత్తైన మౌంట్ నోమాడ్స్‌తో పాటు 6,037 మీటర్ల ఎత్తులో ఉన్న పేరు లేని వర్జిన్ పీక్‌ను విజయవంతంగాఅధిరోహించడం తన పర్వతారోహణ జీవితంలో మరో మైలురాయిగా నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి తెలంగాణ రాష్ట్రానికి,మహబూబాబాద్ జిల్లాకు, తాను పుట్టిన భూక్యతండకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ మారుమూల తండా నుంచి ప్రపంచ స్థాయిలో



గుర్తింపు తెచ్చుకుంటున్న భూక్య యశ్వంత్ నాయక్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు.కృషి, పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆయన నిరూపించారని ప్రశంసించారు. గ్రామానికి చెందిన యువకుడు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించి దేశానికి,రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఉద్యోగుల ఆరోగ్యమే సేవల సామర్థ్యానికి పునాది





**ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు**

**200 మంది అధికారులు, ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు**

**ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల ఆరోగ్యమే సేవల సామర్థ్యానికి పునాదిగా ఉంటుందని,ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని,ఉద్యోగుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. పంచాయతీ రాజ్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశాల మేరకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ములుగు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు హెల్త్ క్యాంపును పరిశీలించి వైద్య సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు. స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఉద్యోగులు కూడా తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచిస్తూ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు విధినిర్వహణలో ఎల్లప్పుడూ ఒత్తిడితో పని చేయాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయ కుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవడం ఎంతో అవసరమని అన్నారు.శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా ఉద్యోగులు మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలరని తెలిపారు. ఇటువంటి ఆరోగ్యశిబిరాలు ఉద్యోగుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ఉద్యోగులను ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు ప్రోత్సహిస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టారు .ములుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైద్య బృందం ఆరోగ్య శిబిరంలో దాదాపు 200 మంది అధికారులు, ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)సిహెచ్. మహేందర్ జీ,టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య, నాయకులు కందుల జీవన్ కుమార్,ఎం.ప్రకాష్ రెడ్డి,కొంరయ్య,రాజు,బి. యశ్వంత్,శిరీష,రఫీక్, శైలజ,ఎం.రాజు,జి.కృష్ణ ప్రసాద్,మహేష్,ఏఓ రాజ్ కుమార్,బి.బాలయ్య,టి. సారంగపాణి,రహీం,సందీప్, తేజ,వరుణ్,సరిత,జస్మిత, సాయిదుర్గ, అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు 'నో'..చదువుకు 'ఎస్'.. విద్యార్థులకు సంగెం ఎస్సై పిలుపు..!





**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):** సంగెం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సంగెం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు రవిచంద్ర పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి నరసింహాచార్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..మాదకద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలు, పొగాకు మరియు ఇతర చెడు వ్యసనాల వల్ల కలిగే ప్రాణాంతక దుష్పరిణామాల గురించి సుదీర్ఘంగా వివరించారు.సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమైనదని విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ముఖ్య బాధ్యత వహించాలని అన్నారు.పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్‌ల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.విద్యార్థులంతా మాదకద్రవ్యాల నివారణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.అదేవిధంగా ఎస్ఐ కె.వంశీకృష్ణ మాట్లాడుతూ..విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, తమ ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యపైనే పూర్తి దృష్టి సారించాలని సంగెం ఎస్ఐ సూచించారు.తమ పరిసరాల్లో ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాల గురించి సమాచారం తెలిస్తే..వెంటనే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

**మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలి**

**మత్తుకు దూరంగా చదువుకు దగ్గరగా ఉండాలి:సంగెం ఎంఈఓ నరసింహాచార్యులు**

# నేటి నుండి సంగెం రైతు వేదికలో 'విత్తన మేళా'

-జూన్ 23 నుండి 30 వరకు అందుబాటులో నాణ్యమైన విత్తనాలు ఎరువులు

-సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి జగదీశ్వర్ పిలుపు

**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):** రైతు సోదరులకు నాణ్యమైన విత్తనాలను రైతు ముంగిట్లోనే అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో, సంగెం మండల రైతు వేదిక నందు నేడు (మంగళవారం, జూన్ 23) ఉదయం 9:00 గంటలకు "విత్తన మేళా" ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విత్తన మేళా జూన్ 23 నుండి జూన్ 30 వరకు ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వం సూచించిన సన్న వడ్ల రకాలు మరియు అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయి.నాణ్యమైన పప్పు దినుసులు మరియు కూరగాయల విత్తనాలు.తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాన్నిచ్చే నానో డీఏపీ,నానో యూరియా కూడా ప్రత్యేకంగా విక్రయించనున్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, రైతు సోదర సోదరీమణులు అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. సంగెం మండలంలోని రైతు సోదరులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన విత్తనాలను, ఎరువులను కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారి జగదీశ్వర్ విజ్ఞప్తి చేశారు



# పాఠశాల యందు నో అడ్మిషన్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది

**రఘునాథపల్లి, జూన్ 22 ( ప్రజాజ్యోతి)** ఆలేటి యాదవ రెడ్డి ఎంపీపీ ఎస్ ఖిల్లా షాపూర్ ప్రధానోపాధ్యాయులు ఈరోజు మా పాఠశాల యందు నో అడ్మిషన్ బోర్డ్ ఏర్పాటు చేయడమైనది. మా పాఠశాల యందు 2024 -25 విద్యా సంవత్సరంలో కేవలం 52 మంది విద్యార్థులు ఉండేవారు 2025- 26 విద్యా సంవత్సరంలో 133 మంది నూతన విద్యార్థులతో కలిపి మొత్తం 185 మంది విద్యార్థులు ప్రవేశం కల్పించాము గత సంవత్సరము కూడా మేము నో అడ్మిషన్ బోర్డు ఏర్పాటు చేయడమైనది ఈ విద్యా సంవత్సరంలో అనగా 2026 -27 విద్యా సంవత్సరంలో నూతనంగా సుమారుగా 60 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించడం అయినది మొత్తంగా ఈ రోజు మా పాఠశాల విద్యార్థుల సంఖ్య 215 కు చేరడమైనది కావున విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతి తరగతి గదిలో 30 మంది విద్యార్థులకు మించకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ఈరోజు పాఠశాలలో అడ్మిషన్లు నిలుపు వేయడమైనది.



# ఎంపీపీఎస్ శివరామపురం (మురిపిరాల) పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**రాయపర్తి జూన్ 22 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఎం పీ పీ ఎస్ శివరామపురం (మురిపిరాల) పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఒకటవ తరగతి విద్యార్థుల సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీల హేమలత రత్నాకర్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ రెడ్డి ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు. అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.శివరామపురం గ్రామపంచాయతీ మరియు పాఠశాల యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు..

– పర్వతగిరి ఏఎస్సై మనోహర్ రావు




**పర్వతగిరి, జూన్ 22 (ప్రజాజ్యోతి)** యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పర్వతగిరి ఏఎస్సై మనోహర్ రావు పిలుపునిచ్చారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన 'ఈగల్ ఫోర్స్' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్సై మనోహర్ రావు మాట్లాడుతూ డ్రగ్స్, మద్యపానం, ధూమపానం వంటి వ్యసనాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదువుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో చదువు ఎంత ముఖ్యమో, సంస్కారం మరియు క్రమశిక్షణ అంతకంటే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమే విజయానికి మార్గమని చెప్పారు. "క్రమశిక్షణకు మాతృభాష మౌనం" అని పేర్కొంటూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రమేష్, కభీర్, శ్రావణ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.

# గూడూరు మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన ఎడ్యుకేషన్ అధికారి ఆడెపు సుజాత.....

**మహబూబాబాద్ జిల్లా గూడూరు జూన్ 22 (ప్రజా జ్యోతి)**మండలం ప్రైమరీ పాఠశాల లో మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ఉన్న విద్యార్థులకు ప్రీ ప్రైమరీ సెక్షన్ ప్రారంభమైనవి. ఈ సందర్భంగా గూడూరు ఎంఈఓ ఆడెపు సుజాత చిన్నారి బాలలకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రీ ప్రైమరీ సెక్షన్స్ ఓపెన్ చేయడం వల్ల గవర్నమెంట్ పాఠశాలలు బలోపేతం అవుతాయని అన్నారు.గూడూరు మండలంలో ఐదు పాఠశాలకు ప్రీ ప్రైమరీ సెక్షన్స్ ఓపెన్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గూడూర్ బాయ్స్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, పిఎస్ హెడ్మాస్టర్ రాములు . ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఓలు, బీఎల్ఏలకు శిక్షణ కార్యక్రమం



**మరిపెడ,జూన్22(ప్రజాజ్యోతి):** భారత ఎన్నికల సంఘం చేపట్టనున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సోమవారం మరిపెడ ఆడిటోరియంలో బూత్ లెవెల్ అధికారులు,బూత్ లెవెల్ అసిస్టెంట్లు కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఈఆర్వో,మరిపెడ తహసీల్దార్ ముఖ్య అతిథులుగా హాజరై,ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు కృషి చేయాలని కోరారు. శిక్షణ అధికారిగా మండల రిసోర్స్ పర్సన్ యాదగిరి పాల్గొని,ఎస్ఐఆర్ ప్రక్రియ,ఇంటింటి సర్వే నిర్వహణ, ఫారాల స్వీకరణ,ఓటర్ల వివరాల ధృవీకరణ,అభ్యంతరాలు-క్లెయిమ్‌ల పరిశీలన తదితర అంశాలపై బీఎల్ఓలు,బీఎల్ఏలకు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు,జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తామని, అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని వివరించారు. ప్రజలు బీఎల్ఓలు ఇంటికి వచ్చినప్పుడు పూర్తి సహకారం అందించాలని,ఆధార్‌తో పాటు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితాపై ఏవైనా సందేహాలు ఉంటే 1950 టోల్‌ఫ్రీనంబర్‌కుసంప్రదించాలని అధికారులు తెలిపారు. ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

-గార్ల బయ్యారం సిఐ.రవీందర్.




**బయ్యారం,,జూన్ 22. ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గార్ల బయ్యారం సిఐ రవీందర్ తన సిబ్బందితో కలిసి పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలు డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ చెడు సావాసాల వైపు వెళ్లకుండా యువత తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు.గ్రామంలో, పాఠశాల పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగిస్తున్న వారి సమాచారాన్ని పోలీసులకు తెలుపాలన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు.యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.అనంతరం మాదకద్రవ్యాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవగాహన వాల్ పోస్టర్ ను విద్యార్థుల చేత ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతులకు యంజీఎం మార్చురీలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి

**పర్వతగిరి, జూన్ 21(ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రంలోని మారి సంస్థ సమీపంలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పర్వతగిరికి చెందిన బుద్దె చరణ్, తురుకల సోమారం గ్రామానికి చెందిన వడ్లకొండ ఎల్లగౌడ్, మహ్మద్ అహ్మద్‌ల పార్థివ దేహాలకు యంజీఎం మార్చురీలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అయూబ్, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, జిల్లా పరిషత్ మాజీ సభ్యుడు సర్వర్, సర్పంచ్‌లు ఏర్పుల శ్రీనివాస్, జున్ను కనకయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్, మహ్మద్ అలీ, డీలర్ బాబు, జంగిలి బాబు, జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ నీ అరికట్టాలి

-మండల కో ఆర్డినేటర్ కు వినతిపత్రం అందించిన ఏ ఐ ఎస్ ఎఫ్

**రఘునాథపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి)** పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మండల కో ఆర్డినేటర్ కు వినతిపత్రం అందచేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండి యునస్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాల లోనే పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని అన్నారు. మార్కెట్ రేట్ కంటే ఎక్కువ పెట్టి అమ్ముతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల చదువు కోసం తమ రెక్కలు ముక్కలు చేసుకొని కష్ట పడుతుంటే వారి శ్రమను ప్రైవేట్ పాఠశాల లు ఫీజుల రూపంలో యూనిఫామ్ రూపంలో పాఠ్య పుస్తకాల రూపంలో దోచుకుంటున్నాయని మండిపడ్డారు. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తే సహించేది లేదని అన్నారు. దీనిపై విద్యా అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చెసారు.ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకుడు పస్తం పృథ్వీరాజ్, సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేశం, ఏ ఐ వై ఎఫ్ నాయకుడు , వేల్పుల ప్రవీణ్, పసుల దానియేలు, తూడి వేణు, రోహిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# భీమదేవరపల్లిలో కాంగ్రెస్‌కు స్వర్ణయుగం తెస్తాం

-ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం
-భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ కొత్త సారథి - రాజిరెడ్డి

**భీమదేవరపల్లి జూన్ 22 ప్రజా జ్యోతి :** భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లారం గ్రామానికి చెందిన రాజిరెడ్డిని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న రాజిరెడ్డి, తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా చిట్టెంపల్లి ఐలయ్య బాధ్యతలు స్వీకరించారు.



# విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి - వ్యవసాయ అధికారి పద్మ

**భీమదేవరపల్లి జూన్ 22 ప్రజా జ్యోతి** : నేటి నుంచి వారం రోజులపాటు భీమదేవరపల్లి మండలంలోని అన్ని రైతు వేదికల వద్ద విత్తన మేళాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన అన్ని సన్న రకాల వరి విత్తనాలు, పప్పు దినుసులు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ ఎరువులు ప్రైవేట్ సంస్థలు మరియు సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులో ఉంచినట్లు ఆమె పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 22 (ప్రజాజ్యోతి)** : ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులను తీసుకుంటూ వారి సమస్యల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్‌లో లేకుండా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అర్జీలను త్వరగా పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈవో రంగా రావు, డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చెడుపాక సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన

ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి

**రాయపర్తి జూన్ 22 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో సోమవారం నిరుపేద కుటుంబనికి చెందిన చెడుపాక సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకుసోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబనికి అందించిన రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి మాజీ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గ్రామ పార్టీ ఇంచార్జి గబ్బేట యాకయ్య, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్,మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమన్న, మేకల మహేష్, సుతరి యాకయ్య, పెండోట శివ, సింగారపు శ్రీను, భూక్య సికిందర్, చెడుపాక యాకయ్య, రాంనర్సయ్య, రమేష్, రవి, డ్రైవర్ రవి, కుక్కల వెంకన్న, రాజు, అనిల్, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాల అందుబాటే లక్ష్యం

జూన్ 23 నుంచి 30 వరకు జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో విత్తన మేళా
సన్న ధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని రైతు సోదరులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, సన్నధాన్యాల సాగును ప్రోత్సహించడం లక్ష్యంగా జూన్ 23 నుంచి 30 వరకు అన్ని రైతు వేదికల్లో విత్తనమేళా నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె. అంబిక సోనీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ విత్తనమేళా ద్వారా రైతులు తమ మండల పరిధిలోని రైతు వేదికల వద్దే నాణ్యమైన విత్తనాలను పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న సన్న రకాల వరి సాగును విస్తరించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి ప్రోత్సహిస్తున్న బిపిటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ ఎం టీ సోనా, కెఎన్ఎం-1638, కేఎన్ఎం-7715, డబ్ల్యూజిఎల్-44 , జై శ్రీరామ్ వంటి ఏడు సన్న రకాల వరి విత్తనాలను రైతులు ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. పంటల పోషక నిర్వహణలో భాగంగా నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వాటి ప్రయోజనాలను వివరించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న రైతు వేదికలలో మంగళవారం నుంచి విత్తన మేళా కార్యక్రమం ప్రారంభం కానుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ సాంకేతిక సూచనలు పొందాలని కోరారు.




# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎస్సై సాంబమూర్తి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి వాడకం వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజంపై చెడు ప్రభావాలు చూపెడతాయని అన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్నా, సేవిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు.



# స్నేహాన్ని కూడా విడదీయలేకపోయిన మృత్యువు

**ఆసుపత్రికి కలిసి వెళ్లారు... అనంతలోకాలకు కూడా కలిసే వెళ్లిపోయారు**

**దోస్తీకి మతం అడ్డుకాదని చాటిన ఇద్దరు మిత్రుల విషాద గాథ**

**పర్వతగిరి, జూన్ 22 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలంలోని తురుకల సోమారం గ్రామంలో సోమవారం ఉదయం కనిపించిన దృశ్యాలు రాతి గుండెలను సైతం కరిగించాయి. చిన్ననాటి నుంచి ప్రాణ స్నేహితులుగా ఉన్న వడ్లకొండ ఎల్లగౌడ్, ఎండి అహ్మద్‌ల మృతదేహాలు గ్రామానికి చేరుకోగానే గ్రామం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోయింది. ఒకరు హిందువు... మరొకరు ముస్లిం... కానీ వారి స్నేహానికి మతం అనే మాటే తెలియదు. ఒకే పాఠశాలలో చదువుకున్నారు. ఒకే కంచంలో భోజనం చేశారు. ఒకే మంచంపై పడుకున్నారు. ఒకరి ఇంట్లో మరొకరు కుటుంబ సభ్యుల్లా కలిసిపోయారు. "వాళ్లు ఇద్దరు కాదు... ఒకరే" అని ఊరివాళ్లు చెప్పుకునేంత అనుబంధం. ఆదివారం కూడా ఎప్పటిలాగే ఇద్దరూ కలిసి పర్వతగిరికి వెళ్లారు. ఒక కప్పు చాయ్ తాగారు. నవ్వుతూ, మాట్లాడుకుంటూ ఇంటి దారి పట్టారు. కానీ ఆ చాయ్ కప్పే వారి జీవితంలో చివరిదైపోతుందని ఎవ్వరూ ఊహించలేదు. ఘోర ప్రమాదంలో రక్తపు మడుగులో పడి ప్రాణాలతో పోరాడుతున్న ఆ ఇద్దరు స్నేహితులు చివరి క్షణాల్లో కూడా ఒకరినొకరు వదిలి వెళ్లాలని అనుకోలేదేమో... ఆసుపత్రికి చేరుకునేలోపే మృత్యువు ఇద్దరినీ ఒకేసారి కౌగిలించుకుంది.

ఆసుపత్రికి ఒకే అంబులెన్స్‌లో వెళ్లిన ఆ ఇద్దరు దోస్తులు... తిరిగి కూడా ఒకే అంబులెన్స్‌లో గ్రామానికి చేరుకోవడం చూసి గ్రామం కన్నీటి తడిగా మారింది. అంబులెన్స్ డోర్ తెరవగానే కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తల్లులు గుండెలు బాదుకుంటూ విలపించారు. భార్యలు స్పృహ తప్పి పడిపోయారు. పిల్లలు "నాన్నా... లేవయ్యా..." అంటూ మృతదేహాలను కౌగిలించుకుని ఏడ్చిన దృశ్యాలు అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. బతికినప్పుడు కలిసి తిరిగారు... చనిపోయాక కూడా కలిసి వచ్చారు రా బిడ్డలూ... అంటూ వృద్ధులు వెక్కి వెక్కి ఏడవగా, యువకులు కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. మతాలు వేరైనా మనసులు ఒక్కటైతే స్నేహం ఎంత గొప్పదో చెప్పిన ఎల్లగౌడ్, అహ్మద్‌ల దోస్తానా... చివరికి మరణాన్ని కూడా విడదీయలేకపోయింది. వారి స్నేహం ముగియలేదు... తురుకల సోమారం గుండెల్లో శాశ్వత



గాయంగా, ప్రతి కన్నీటి బొట్టులో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఒకే కంచంలో తిన్న దోస్తులు... ఒకే అంబులెన్స్‌లో చివరి ప్రయాణం చేశారు... అనే మాట ఇప్పుడు గ్రామం మొత్తం గుండెల్ని పిండేస్తోంది.

# ప్రీ ప్రైమరి స్కూల్ నిర్వహణ ఐసిడిఎస్ కు అప్పగించాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు**

**ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా**

**వెంకటాపురం జూన్ 22 (ప్రజాజ్యోతి) :** ప్రీ ప్రైమరి స్కూల్ నిర్వహణ ఐసిడిఎస్ కు అప్పగించాలని,దీనికి సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట అంగన్వాడి టీచర్లు,హెల్పర్లు ధర్నా నిర్వహించి ఆందోళన తెలిపారు.అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఐసిడిఎస్ స్కిం లో గత కొన్ని సంవత్సరాలనుండి అంగన్వాడీ టీచర్స్ అనేక సేవ,పోస్టికా ఆహారం అందించటంతో పాటు ప్రాథమిక విద్య అందించటం లాంటి అనేక కార్యక్రమాలు అంగన్వాడీ సిబ్బంది ఐసీడీస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పిల్లలకు 5 సంవత్సరాలు వచ్చేవరకు అంగన్వాడీ సెంటర్ లోనే విద్య నేర్పించాలని ఉన్న,3 నుండి 5 సంవత్సరాల విద్యార్థులను ప్రీ ప్రైమరి కొత్త సెంటర్ ఏర్పాటు చేసి అంగన్వాడీ పిల్లలను బలవంతంగా తీసుకు వెళ్ళాలని చూస్తున్నారని,ఇది ఎంతవరకు సరైంది కాదని అన్నారు.ఇప్పటికే ప్రీ ప్రైమరి సమస్యపై అనేక ఆందోళన చేస్తున్న అప్పటికి ప్రభుత్వం స్పందించటం లేదని కనుకనే ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మండల విద్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా



నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికైనా స్పందించక పోతే డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్వి రమణ ,సడాలు,రత్నకుమారి, విజయ లక్ష్మి,హంసరెక, బేబీ,వసుందర, రామకృష్ణ, బిక్షవతి, స్వరూప,సీతారత్నం, తదితరలు పాల్గొన్నారు.

# సంగెం కాంగ్రెస్ కిల్లా పై "ఇండ్ల రవికుమార్" మార్క్..

**-కాంగ్రెస్ అగ్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నూతన రథసారధి**

**-ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా**

**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):** సంగెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఇండ్ల రవికుమార్ సోమవారం రోజున తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టి.పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,చేతుల మీదుగా అధికారికంగా నియామక పత్రాన్ని అందుకొని,ప్రమాణ స్వీకారం చేశారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,పదవీ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలను అప్పగించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి,కి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి,జిల్లా మండల నేతలకు మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.సీనియర్ నాయకుల సలహాలు, సూచనలతో పాటు యువతను,కార్యకర్తలను ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని, మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని రవికుమార్ భరోసా ఇచ్చారు.ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని అన్నారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్,ఎం.పీ.కడియం కావ్య,ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి,నాగరాజు,వరంగల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అయూబ్,వెంకట్రాం రెడ్డి,మాజీ మేయర్ గుండు సుధారాణి,టి.పిసిసి నాయకులు,మార్కెట్ చైర్మన్లు,కాంగ్రెస్ పార్టీ




ముఖ్యనాయకులు, అనుబంధ సంఘాల ప్రజాప్రతినిధులు ,పాల్గొన్నారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఇండ్ల రవికుమార్ కి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు

# సంగెం యూనియన్ బ్యాంక్ ఎదుట 'పార్కింగ్' నరకం..పట్టించుకోని అధికారులు

**-అత్యవసర వాహనాలకూ తప్పని తిప్పలు**

**-ఏటీఎంకు వెళ్లాలన్నా సాహసమే!**

**-శాశ్వత పరిష్కారం చూపేదెన్నడు..?**




**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):** సంగెం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సంగెం శాఖ) ఎదుట వాహనాల పార్కింగ్ సమస్య నానాటికీ తీవ్రరూపం దాల్చుతోంది. నిత్యం వందలాది మంది ఖాతాదారులు, ప్రజలు వచ్చే ఈ బ్యాంక్ ప్రాంగణంలో వాహనాలను క్రమపద్ధతిలో కాకుండా రోడ్డుకు అడ్డంగా పార్క్ చేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**రద్దీగా మారిన రహదారి..పాదచారుల అవస్థలు:**

బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు తమ ద్విచక్ర వాహనాలను, మోటార్ సైకిళ్లను ఒక క్రమ పద్ధతి లేకుండా ప్రధాన రహదారిని ఆక్రమించేలా పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల సాధారణ ప్రయాణికులు నడవడానికి కూడా స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఈ అస్తవ్యస్త పార్కింగ్ కారణంగా రోడ్డు దాటడానికి, బ్యాంకులోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం:**

ఒకవైపు బ్యాంక్, మరోవైపు ఏటీఎం కేంద్రం ఉండటంతో నిరంతరం ప్రజల తాకిడి ఎక్కువగా ఉంటుంది. దీనికి తోడు వాహనాలను అడ్డదిడ్డంగా నిలపడం వల్ల ఈ మార్గంలో ప్రయాణించే ఇతర వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఒక్కోసారి అత్యవసర వాహనాలు (అంబులెన్స్ వంటివి) కూడా ఇక్కడ నిలిచిపోయే పరిస్థితి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి:**

ఇప్పటికైనా సంబంధిత అధికారులు, బ్యాంక్ యాజమాన్యం మరియు స్థానిక పోలీసులు స్పందించి, బ్యాంక్ ఎదుట వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టాలని, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు

# నాపై ఆరోపణలు చేయడం సరికాదు,

**శాయంపేట జూన్ 22 ప్రజా జ్యోతి :** నాపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్ భర్త భూతం తిరుపతి తెలిపారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైలారం గ్రామ ఉపసర్పంచ్ మసికే కుమారస్వామి గ్రామ అభివృద్ధికి అడ్డు పడుతున్నారని తెలిపారు. కొన్ని పత్రికల ద్వారా ఆయన చేసిన ఆరోపణలు అవాస్తవమని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీకి రైతుల సమస్యలకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. రైతులకు సమస్యలు ఉంటే నేరుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సంబంధం లేని విషయాలతో రైతులకు ముడి పెట్టవద్దని కోరారు. చౌకబారు మాటలతో మమ్మల్ని బయటకు లాగడం అంత మంచిది కాదని అన్నారు. గతంలో జరిగిన విషయాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.మేము తప్పు చేసినట్టు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు.



# చెన్నారావుపేట నూతన పంచాయతీ కార్యదర్శిగా సుప్రజ బాధ్యతల స్వీకరణ

**చెన్నారావుపేట జూన్ 22 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా సట్ల సుప్రజ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ మరియు పాలకవర్గ సభ్యులు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, చెన్నారావుపేట గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్క రాజు, ఎల్లా గౌడ్, రమేష్, రాధిక, భారతి, ఇల్లయ్య మరియు పంచాయతీ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి





**చెన్నారావుపేట జూన్ 22 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ముగ్దుంపురం శివారు దిల్ డాబా వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కడుదూరి ఇంద్రసేన(51) ద్విచక్ర వాహనంపై రుద్రగూడెంలోని బంధువుల ఇంటికి వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కరెడ్ల గణేష్ తన ఎర్టిగా కారుతో నర్సంపేట నుండి చెన్నారావుపేట వైపు వస్తూ అతివేగంగా బైక్‌ను ఢీకొట్టాడు. కారు బలంగా తగలడంతో తీవ్ర గాయాలైన ఇంద్రసేన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునీ ప్రమాద వివరాలను సేకరించారు. డ్రైవర్ గణేష్ పరారీలో ఉండగా ప్రమాదానికి కారణమైన ఎర్టిగా వెహికల్ నీ అదుపులోకి తీసుకొని మృతదేహాన్ని పంచనమ నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రి మార్చురీ గదికి తరలించారు.

# ఉప సర్పంచుల చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ,

**శాయంపేట జూన్22 ప్రజా జ్యోతి :** శాయంపేట మండలంలో రాష్ట్రంలోని ఉపసర్పంచుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు మస్కి కుమారస్వామి మరియు మండల ఉపసర్పంచుల ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల బలోపేతానికి తాము నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపసర్పంచులకు గౌరవ వేతనం పెంపు, అధికారిక గుర్తింపు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తగిన అధికారాల కల్పన వంటి డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో ఉపసర్పంచులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ హక్కులు, అధికారాలు, సంక్షేమంపై ప్రభుత్వం సరైన దృష్టి సారించడం లేదని విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు తుడుం రాజు, దైనంపెల్లి సుమన్,లక్ష్మారెడ్డి,తిరుపతి రెడ్డి,నరేందర్,శ్రీనివాస్, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెన్నారావుపేట నూతన కార్యదర్శికి సన్మానం



**చెన్నారావుపేట జూన్ 22( ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట గ్రామ నూతన పంచాయతీ కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సుప్రజను సోమవారం సర్పంచ్ కంది శ్వేత-కృష్ణచైతన్య రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ మరియు పాలకవర్గ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్కరాజు, ఎల్లాగౌడ్, రమేష్, రాధిక, భారతి, ఐలయ్య మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

ఎస్సై ముప్పు సురేష్



**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (జూన్ 22)** మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ లో సోమవారం ఎస్సై ముప్పు సురేష్ మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థి దశలో ఉన్న యువత మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలన్నారు. ఇటువంటి వ్యసనాలు జీవితాన్ని నాశనం చేస్తాయని వివరించారు. సమాజంలో మత్తు పదార్థాల రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా లక్ష్మి అమ్మ ఫౌండేషన్ సేవలు



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 22** నిరుపేదలకు తోడుగా నిలవాలనే లక్ష్యంతో పనిచేస్తున్న రెండు స్వచ్ఛంద సంస్థలు కలిసి గ్రామ సేవలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. 'హెల్ప్ టు నీడ్ 'లక్ష్మి అమ్మ ఫౌండేషన్' సంయుక్తంగా గాంధీనగర్ గ్రామాన్ని దత్తత తీసుకుని గత నెల రోజులుగా గ్రామంలోని పేద కుటుంబాలకు బియ్యం నిత్యావసర సరుకులు అందిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.ఈ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం ముగ్గురు నిరుపేద కుటుంబాలకు సహాయం అందజేశారు. పల్లెబోయిన స్వర్ణలత, కీర్తి వణమ్మ, మరుపట్ల కోమల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సహాయం ద్వారా ఆ కుటుంబాలకు ఉపశమనం కలిగిందని గ్రామస్థులు తెలిపారు.ఈ సందర్భంగా గాంధీనగర్ సర్పంచ్ డాక్టర్ ఇంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఈ రెండు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. సామాజిక బాధ్యత నిధులు అందించే సంస్థలు ముందుకు వచ్చి లక్ష్మి అమ్మ ఫౌండేషన్ హెల్ప్ టు నీడ్ సంస్థలకు ఆర్థిక సహాయం అందించి, వీరి సేవలను మరింత విస్తరించేందుకు తోడ్పడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సెగ్గం శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైటీపీఎస్‌లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మూడవ రోజు నిరసన

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 22** వైటీపీఎస్‌లోని బొగ్గు నిర్వహణ బూడిద విభాగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే టెండర్ ప్రక్రియకు వ్యతిరేకంగా మూడవ రోజు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపిలో



నిరసనలు కొనసాగాయి. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు.మూడు సంవత్సరాల కాలానికి సుమారు రూ.255 కోట్ల వ్యయంతో ఈ విభాగాలను ప్రైవేట్‌కు అప్పగించాలనే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. భోజన విరామ సమయంలో ఉద్యోగులు ఆందోళన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణ చర్యలు తీసుకోవడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం భవిష్యత్తులో ఇతర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ప్రైవేటీకరణకు దారితీసే ప్రమాదం ఉందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కేంద్రాల్లో కూడా నిరసనలు కొనసాగుతున్నాయని సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు తెలిపారు.ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం వెంటనే స్పందించి టెండర్ ప్రక్రియను రద్దు చేసి ఉద్యోగుల ఆందోళనలకు ముగింపు పలకాలని వారు డిమాండ్ చేశారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ చాటిన పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 22** ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్, చదివిన పూర్వ విద్యార్థి జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో అఖిల



భారత స్థాయిలో ఏఐఆర్ 646వ ర్యాంకు సాధించి, ప్రతిష్టాత్మక ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు పొందినరాచర్ల రామకృష్ణ,రాధిక దంపతుల కుమారుడు. అక్షయ్ సందేశ్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ ల్యాదల్ల కృష్ణ, గౌడ్ కరస్పాండెంట్ పబ్బ,శివశంకర్, గౌడ్ డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి గౌడ్, సుంకరి జగన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, అక్షయ్ సందేశ్ సాధించిన విజయం అతని అంకితభావం, కఠోర శ్రమ, పట్టుదల క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. లక్ష్య సాధన కోసం నిరంతర కృషి చేస్తే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులందరికీ అక్షయ్ ఆదర్శప్రాయుడని, అతని విజయగాథ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

## ప్రేమ పేరుతో వేధింపులు..

- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు..
- నిందితుడు రిమాండ్‌కు

**మరిపెడ,జూన్22(ప్రజాజ్యోతి)** మరిపెడ గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో వేధిస్తూ, ఆమె ఫొటోలు,వీడియోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టు చేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేసి సోమవారం





రిమాండ్‌కు తరలించారు.పోలీసుల కథనం ప్రకారం..చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన కాంచనపల్లి జోసెఫ్ గత కొద్దిరోజులుగా మరిపెడ గ్రామానికి చెందిన యువతితో ఉన్న పరిచయాన్ని ఆసరాగా చేసుకొని, ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఫేక్ అకౌంట్లు సృష్టించి ఆమె ఫొటోలు,వీడియోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా పోస్టులు చేశాడు.అంతేకాకుండా వాటిని వైరల్ చేస్తానంటూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి యువతిని తీవ్ర మానసిక వేధింపులకు గురిచేశాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మరిపెడ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడు కాంచనపల్లి జోసెఫ్‌పై ఐటీ చట్టంలోని పలు సెక్షన్లతో పాటు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేశారు.అనంతరం అతడిని అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరుపరచగా,న్యాయస్థానం రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.ఈ సందర్భంగా మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ..మహిళలను ప్రేమ పేరుతో వేధించడం,వారి ఫొటోలు లేదా వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వేధింపులకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు.ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే మహిళలు, యువతులు ఇలాంటి వేధింపులకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ప్రమాదవశత్తు విద్యుత్ వైర్ తగిలి వ్యక్తికి తీవ్రమైన గాయం..

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. రైతు పాలిట శాపంగా మారిన వైనం..

విద్యుత్ షాక్ సర్క్యూట్ ప్రమాదం..

**కేసముద్రం ,జూన్ 22 (ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగిలి ఓ వ్యక్తికి తీవ్రమైన గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన కథనం ప్రకారం కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ పంచాయతీ శివారు లోని బోడగుట్ట తండాలో గుగులోత్ యాకూబ్(32) అనే వ్యక్తి కి విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ శాక్ కు గురయ్యారు.పరిస్థితి విషమం...



ఆదివారం 12కేవీ వైర్లు తెగి పడితే విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరించండతో సోమవారం తన సొంత చేనులో విత్తనాలకు మీరు పారిస్తున్న తరుణంలో రైతుకు విద్యుత్ తీగలు తగిలి షాక్ కుగురయ్యారని... అధికారుల నిర్లక్ష్యం వలన ఓ నిండు ప్రాణం అయోమయ పరిస్థితిలో విషమించడంతో అంబులెన్స్ లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై విద్యుత్ అధికారులను వివరణ కోరగా మాకు ఎలాంటి సమాచారం అందజేయలేదని విద్యుత్ షార్ట్ సర్క్యూటివ్ అయిన క్రమంలో స్థానికులు సమాచారం అందించడంతో వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరిగిందని పేర్కొన్నారు.

## కొత్తగూడ రైతు వేదికలో విత్తన మేళా

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్





**కొత్తగూడ జూన్ 22 ప్రజాజ్యోతి** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను ఒకే చోట అందుబాటులో ఉంచేందుకు ఈ నెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొత్తగూడ మండలంలోని రైతు వేదికలో 'విత్తన మేళా'ను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విత్తన మేళాలో రైతులకు అవసరమైన వివిధ రకాల నాణ్యమైన విత్తనాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సాగుకు సిద్ధమవుతున్న రైతుల కోసం ఏడు రకాల సన్న వడ్ల రకాలు బిపిటి-5204,ఆర్ఎన్ఆర్-15048, జై శ్రీరామ్, హెచ్ఎంటి సోన, కెఎన్ఎం-1638, కెఎన్ఎం-7715, డబ్ల్యుజిఎల్-44/సిద్ధి అందుబాటులో ఉంచామని తెలిపారు.వీటితో పాటు పెసర్లు, కందులు, మినుములు వంటి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు పంటలకు అవసరమైన నానో యూరియా, నానో డి.ఏ.పి వంటి ఎరువులు కూడా లభిస్తాయని చెప్పారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కోరారు.

## విత్తన మేళాను సద్వినియోగం చేసుకోండి

**ధర్మసాగర్, జూన్ 22 (ప్రజా జ్యోతి):** ఖరీఫ్ సీజన్‌లో విత్తన మేళాను పురస్కరించుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు జూన్ 23, 2026 మంగళవారం నుండి జూన్ 30, 2026 వరకు అందించే వరి విత్తనాలు ధర్మసాగర్ మండలంలోని సంబంధిత కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు తమకు అవసరమైన వరి విత్తనాలను సకాలంలో పొందేందుకు ఆధార్ కార్డు, రైతు వివరాలతో ఆయా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరింది. ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించి రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా, ఎరువుల లభ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖలు పేర్కొన్నాయి. రైతులకు అవసరమైన విత్తన నిల్వలు సిద్ధంగా ఉంచి, సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. అలాగే ఈ ఏడాది వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. "విత్తన మేళా ద్వారా నాణ్యమైన విత్తనాలు తీసుకొని అధిక దిగుబడులు సాధించండి" అని ధర్మసాగర్ మండల వ్యవసాయ అధికారి (రాజూూ) రైతులకు పిలుపునిచ్చారు.

## ?చెన్నారావుపేటలో రూ.1.50 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు

**చెన్నారావుపేట జూన్ 22( ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట గ్రామంలో వరుస దొంగతనాల నేపథ్యంలో ప్రజల భద్రతకై సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.?ఆమె తన స్వంత నిధులు రూ.1,50,000 వ్యయంతో గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు.శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల అదుపే



లక్ష్యంగా మంగళవారం నుండి ఈ పనులు ప్రారంభం కానున్నాయి.?గ్రామములోని ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాలలో ఈ కెమెరాలను అమర్చనున్నారు.?ఈ నిఘా వల్ల నేరగాళ్లలో భయం పెరిగి, అత్యవసర సమయాల్లో పోలీసులకు తగిన ఆధారాలు లభిస్తాయని సర్పంచ్ తెలిపారు.?సురక్షితమైన చెన్నారావుపేట నిర్మాణమే తమ ధ్యేయమని, ప్రజల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు కల సాకరమైన వేళా

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై రిబ్బన్ కట్ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ చరణ్ సింగ్

**నల్లబెల్లి ,జూన్ 22(ప్రజా జ్యోతి):** మండలకేంద్రం లోని రుద్రగూడెం గ్రామం లో పేద కుటుంబానికి ఆనందాన్ని పంచుతూ



ఇందిరమ్మఇంటి గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా జరిగింది గ్రామనివాసి గాదె మల్లారెడ్డి అనిత కు చెందిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన చరణ్ సింగ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో రుద్రగూడెం గ్రామంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయని అన్ని వర్గాల ప్రజలకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామని అర్హులైన ప్రతిపేద కుటుంబానికి అందిస్తామని అన్నారు గౌరవప్రదమైన జీవితం ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదవారికి ఎంతో ఉపయోగమని వారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కందుల లక్ష్మీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర తిరుపతి. మండల రాజ సెల్ ఉపాధ్యక్షులు గంధం కుమార్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు లకిడి శివాజీ. మాజీ ఉపసర్పంచ్ బైకని శివకోటి. మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గద్దల సురేష్. పార్టీ సీనియర్ నాయకులు రఘుసాల హనుమంత్. వక్కల బాలరాజు. అజ్మీర రాజేందర్. గాదె మహేందర్. అజ్మీర రాజు. వక్కల రమేష్. బ్రహ్మం. మరియు గ్రామ నాయకుల పాల్గొన్నారు.

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన డీసీపీ, ఏసీపీ.. భద్రతా చర్యలపై కీలక సూచనలు.

**పర్వతగిరి, జూన్ 22 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సమీపంలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని ఈరోజు డీసీపీ ఈస్ట్ జోన్ ,ఏసీపీ మామునూర్ సందర్శించి



క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, సంభావ్య కారణాలను విశ్లేషించారు. రహదారి పరిస్థితులు, వాహనాల రాకపోకలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు తెలిసింది. రోడ్డు భద్రత విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ తరఫున అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు

వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు చేయడం జరిగిందని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు.ములుగు మండలకేంద్రానికి చెందిన కుడుముల సన్నీ, ములుగు



మండలం మదనపల్లి గ్రామానికి చెందిన తన స్నేహితుడైన మరొక మైనర్ బాలుడితో కలిసి మహారాష్ట్ర లోని నాగపూర్ నుండి గంజాయిని తీసుకువచ్చి ములుగు పరిసర ప్రాంతాల్లో వివిధ వ్యక్తులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో వెంకటాపూర్ మండలకేంద్రంలోని తాళ్ళపాడు చౌరస్తాలో వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు.వారి వద్ద నుండి సుమారు 1060 గ్రాముల గంజాయిని సీజ్ చేయటం జరిగిందని అన్నారు.పట్టు బడిన గంజాయి విలువ ప్రస్తుతం మార్కెట్ ప్రకారం సుమారు రూ.8 వేల రూపాయలుగా ఉంటుందని తెలిపారు.

## మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్లు


**ప్రజాజ్యోతి -మొగుళ్లపల్లి (జూన్ 22)** మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,9,10,తరగతులలో మిగిలిన, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, లలో ప్రవేశాల కోసం



దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, ఆధునిక సౌకర్యాలు, కంప్యూటర్ విద్య, సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.అర్హత కలిగిన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని నేరుగా వచ్చి సంప్రదించాలని కోరారు.

## ప్రతి పేదవాడికి ఇంటి కొరకు మరో ఇండ్ల పోరాటానికి

# వామపక్షాలు సంసిద్ధం



**హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు ఇళ్లు, ఇంటి స్థలం సాధించడమే లక్షంగా వామపక్షపార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమం తరహాలో మరో పోరాటానికి శ్రీకారం చుట్టనున్నట్లు వామపక్ష పార్టీల నేతలు ప్రకటించారు. ఇందులో భాగంగా గుండ్ల సింగారం, గోపాల్ పూర్ తొలగించిన గుడిసెల స్థానాలలో పేదలకు ఇళ్ల కట్టించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఐ(ఎం) ఇతర వాపపక్ష పార్టీల ఆధ్వర్యంలో 10 వేల మందితో ఈ నెల 27న హనుమకొండలో భారీ ప్రదర్శనను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని గుండ్ల సింగారంలో పేదలు నిలువ నీడ కోసం వేసుకున్న గుడిసెలను అధికారులు బందిపోటు దొంగలల చోరబడి రాత్రి రాత్రికి వాటిని తొలగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యుహంతో అధికారులు ఎక్కడెక్కడ గుడిసెలు తొలగించారో అక్కడ తిరిగి గుడిసెవాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లేకపోతే ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈ.టి.నరసింహా, కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్యపద్మ, సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, వరంగల్ జిల్లా సెక్రటరీ బాషామియా, హనుమకొండ జిల్లా పార్టీ కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.గోవర్ధన్, ఎంసిపిఐ నాయకులు సుధాకర్, ఎస్ నాయకులు భరత్ పాల్గొన్నారు. పేదలకు ఇళ్లను సాధించడమే లక్షంగా సమరశీల పోరాటాలు : కూనంనేని సాంబశివరావు సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లు లేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు దక్కేలా కమ్యూనిస్టు పార్టీలు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని వామపక్ష పార్టీలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన దశల వారి ఉద్యమ కార్యాచరణను ఆయన వెల్లడించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం జూలై 1న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్దఎత్తున ముట్టడి, నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదల నుంచి దరఖాస్తులను సేకరించి జూలై 6న హైదరాబాద్ (ఇందిరాపార్క్) వేలాది మందితో ధర్నా నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పేదల నుంచి సేకరించిన దరఖాస్తులను నేరుగా సమర్పిస్తామన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి స్పందన మేరకు తమ ఉద్యమ కార్యాచరణ ఉంటుందని వారు చెప్పారు. ఈ 'మహత్తర గుడిసెల పోరాటానికి' ఏ పేరు పెట్టాలనేది జూలై 2న సమావేశమై నిర్ణయించనున్నట్లు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. అధికారులు, పోలీసులు దొంగల మాదిరిగా అర్ధరాత్రి ఇళ్లను కూల్చడం దుర్మార్గం హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో గత 4 ఏళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే అధికారులు, పోలీసులు దొంగల మాదిరిగా అర్ధరాత్రి సమయంలో గ్రామంపై పడి ఎలాంటి విచక్షణ లేకుండా పేదల ఇళ్ళను కూల్చివేయడం దుర్మార్గమని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లలు అని కూడా చూడకుండా బలవంతంగా లాగిపడేసి అడ్డంవచ్చిన యువకులు, వృద్ధుల కాళ్ళు చేతులు మడిచి మరీ బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి, సుమారు 300 నుండి 400 మందిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకప్పుడు అక్కడ ఉన్న 'కోమల కుంట' అనే చెరువును ప్రభుత్వం పూడ్చి, ఎస్ కాల్వను తవ్వేందుకు సిద్ధమైందని, ఇదే క్రమంలో ఉమ్మడి రాష్ట్రంలో 2009లోనే అప్పటి సిఎం రాజశేఖర్ రెడ్డి సర్వే నంబర్ 174, 175 కింద ఉన్న 56 ఎకరాల భూమిలో దాదాపు 1400 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా మరో 40 మందికి ఇక్కడే పట్టాలు ఇవ్వగా ప్రస్తుతం బాధితులు కేవలం 8 ఎకరాల పరిధిలోనే గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని తెలిపారు. ఇక్కడ, కాల్వ ద్వారా నీరు వచ్చే పరిస్థితి లేకపోయినా అధికారులు అత్యుహంతో గుడిసెలు కూల్చివేశారని, ఇప్పటికే ఈ సర్వే నంబర్లలోని వందలాది ఎకరాలు ఇతరుల ఆధీనంలో ఉన్నాయని, వాటిని ఎందుకు కూల్చివేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కూల్చివేతలకు సంబంధించి స్థానిక ఎంఎల్ ఏ వివరణ కోరగా తనకు తెలియదని తప్పించుకున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, సలహాదారు నరేందర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇదే తరహాలో రెండు రోజుల కింద గోపాల్ ప్రాంతంలో సిపిఐ(ఎం) నాయకత్వంలో పేదలు వేసుకున్న గుడిసెలను కూడా ఎలాంటి దయాదాక్షిణ్యాలు లేకుండా కూల్చేసి, చుట్టూ ఫెన్సింగ్ వేశారన్నారు. గతంలో వెలుగుమట్లలోనూ ఇలాగే జరిగిందని, కూల్చేసిన చోటే మళ్ళీ ఇళ్ళు కట్టించి ఇస్తామని ప్రభుత్వం చెప్పడం వారి ద్వంద్వ విధానానికి నిదర్శనమని విమర్శించారు. గోపాల్ గుండ్ల సింగారం బాధితులకు వెలుగుమట్ల తరహాలోనే ప్రత్యామ్నాయ ఇళ్ళు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మహానగరంతో పాటు రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో లక్షలాది మంది పేదలు 25, 30, 50 గజాల లోపు చిన్న చిన్న గుడిసెల్లో, మురికివాడల్లో నివసిస్తున్నారని వివరించారు. వీరంతా భూదాన్ భూములు, ప్రభుత్వ భూములు, మిగులు భూముల్లో దశాబ్దాలుగా ఉంటున్నారని వీరందరికి పట్టాలను ఇవ్వాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. పేదలపై అక్రమ కేసులు అన్యాయం : అబ్బాస్ అబ్బాస్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా గుండ్ల సింగారం, గోపాల్ వెలుగుమట్ల, జగిత్యాల ప్రాంతాల్లో పేదలు వేసుకున్న దాదాపు 2 వేల గుడిసెలను ప్రభుత్వం అమానుషంగా కూల్చివేయడాన్ని సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. పేదలపై అక్రమంగా కేసులు బనాయించి 40 నుండి 50 రోజుల పాటు జైళ్లలో పెట్టడం అత్యంత దారుణమన్నారు. 2007లో జరిగిన భూపోరాటంలో ముదిగొండ కాల్పుల్లో ఏడుగురు పేదలు ప్రాణాలు కోల్పోయారని, ఆతర్వాతే అప్పటి సిఎం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని' ప్రారంభించారని గుర్తు చేశారు. నాడు ఆ పథకం కింద పట్టాలు పొందిన వారి ఇళ్లను కూడా నేడు ప్రభుత్వం కూల్చివేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలపై బుల్డోజర్లు ఎక్కించకండి: గోవర్ధన్ ప్రభుత్వం పేద ప్రజలపై యుద్ధం చేయవద్దని, వారిపై బుల్డోజర్లు ఎక్కించి ఉసురు పోసుకోవద్దని కె.గోవర్ధన్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 'గుడిసె రహిత' లేదా ఇల్లు లేని కుటుంబం అంటూ ఏదీ లేకుండా, ప్రతి కుటుంబానికి నిలువ నీడ ఉండేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగల్లాగా, బందిపోట్లలాగా తెల్లవారు జామున వెళ్లి ఇళ్లను కూల్చడం సరైన పద్ధతి కాదన్నారు. కమ్యూనిస్టులుగా తాము ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడంలేదన్నారు. కేవలం పేదలు తల దాచుకునేందుకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కబ్జాల చిట్టా ఇస్తాం.. చర్యలు తీసుకోండి: సుధాకర్ నిలువ నీడ లేని పేదల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్ట్ పార్టీలేనని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయో, ఎక్కడెక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను అక్రమించుకున్నారో ఆ వివరాలన్నీ తాము ఇస్తామని, ధైర్యముంటే వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సుధాకర్ సవాల్ చేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని వెలుగులోకి తెచ్చింది కమ్యూనిస్టులేనని, బడా బాబుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడుతున్నది కూడా తామేనని స్పష్టం చేశారు. అధికారుల అత్యుత్సాహంపై విచారణ జరపాలి : భరత్ కొంతమంది పోలీస్ అధికారులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు కొందరు పెద్దల అండతో పేదలపై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఇళ్లను కూల్చివేస్తున్నారని భరత్ ఆగ్రహంవ్యక్తం చేశారు. అసలు ఈ కూల్చివేతలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్నాయా లేక అధికారులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక వేళ ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు లేకుండా, అధికారులే సొంత నిర్ణయాలతో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పేదలపై దాడులకు తెగబడుతున్న అధికారులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ రైతులను మోసం చేసింది



**దండేపల్లి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రైతులు, ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజత్‌రావు విమర్శించారు. దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలకు.. అధికారంలోకి వచ్చాక మాట్లాడే మాటలకు ఏమాత్రం పొంతన లేదన్నారు. వడ్లు, మక్క కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన రైతులను రాజులను చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి వెన్ను పోటు పొడిచిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుకు దక్కిందన్నారు. దివాకర్‌రావు చేసిన అభివృద్ధి పనులు ప్రస్తుత ఎమ్మెల్యే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. రైతులు పండించిన పంటలకు బస్తాకు 3 నుంచి 5 కిలోల వరకూ కటింగ్ చేసి, రైతుల శ్రమను దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల్లోనూ కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని, బిల్లుల మంజూరుకు రూ. 50 వేల వరకూ వసూలు చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో మంచిర్యాల గడ్డపై గులాబీ జెండా ఎగరనున్నదని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు భయభ్రాంతులకు గురిచేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రైతులకు వచ్చే పంట సీజన్‌లో యూరియా, నీళ్లు, కరెంటు ఇబ్బందులు లేకుండా చూడాలని, లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

**ఆసిఫాబాద్ :** జిల్లాలో క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి అన్నారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ హరిత, జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ అధికారి బాలమణితో కలిసి అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడారంగంతో పాటు మైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ క్రీడా మైదానంలో వసతుల కల్పన, కౌటాల మండల కేంద్రంలోని మినీ స్టేడియం అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం క్రీడా శాఖ అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లోని క్రీడా మైదానం, ఆదర్శ క్రీడా పాఠశాల మైదానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ ముగ్గు పోసిన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు



**మహాముత్తారం,జూన్ 22.** ప్రజాజ్యోతి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల ఇంటి గృహనిర్మాణ కోసం కాంగ్రెస్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు ముగ్గు పోశారు.వారితోపాటు సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మండల్ యూత్ ఉపాధ్యక్షుడు కొండగోర్ల అశోక్,గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, నాయకులు కొండ రామచంద్రం,హౌసింగ్ ఏఈ,చందన, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కారోబార్ ఫాషి, బిల్ కలెక్టర్ రాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఖాదర్‌పేట గ్రామస్థుడు మృతి

**చెన్నారావుపేట జూన్ 22( ప్రజా జ్యోతి)** ముగ్దూంపురం శివారు దిల్ దాబా సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖాదర్‌పేటకు చెందిన కదుదూరి ఇంద్రసేన (48) అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్‌పై నర్సంపేట వెళ్తుండగా, ఎదురుగా అతివేగంగా వచ్చిన ఎర్టిగా కారు (ం+ 24 ం 1585) ఢీకొట్టింది. మృతుని కుమారుడు కదుదురి నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కల్చెడ గ్రామానికి చెందిన కారు డ్రైవర్ కరెడ్ల గణేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు ఉండగా, మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరిత గతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ జూన్ 22 (ప్రజా జ్యోతి):** సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజల సమస్యలను ప్రత్యక్షం గా తెలుసుకునే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో జిల్లా వ్యాప్తంగా వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ స్వయంగా స్వీకరించి సంబం ధిత శాఖల అధికారులకు వెంటనే పరిష్కరించేందుకు ప్రజావాణి దరఖాస్తు ఫారం ను ప్రత్యేకంగా రూపొందించి దరఖాస్తు దారులకు సులభ తరంగా చేయడమే కాకుండా సంబంధిత అధికారి వెంటనే రిమార్క్స్ కాలాన్ని ఏర్పాటు చేయడంపై దరఖాస్తుదారు లు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రజావాణి కి మొత్తం 242 దరఖాస్తులు నమోదయ్యా యి. అందులో రెవెన్యూ శాఖకు 78, మున్సిపాలిటీకి 51, హౌసింగ్ శాఖకు 42, డిబిసిడిఓ 10, అలాగే ఇతర శాఖలకు సంబంధించి 61 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు తక్షణ మే ఎండార్స్ చేసి సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్వో విజయ లక్ష్మి, డీఎంహెచ్‌వో సాంబ శివరావు, డిఆర్డిఓ నాగ పద్మజ, డిబిసిడిఓ పుష్ప లత, డిడబ్ల్యుఓ రాజమణి సంబంధిత జిల్లా అధి కారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్ధాపూర్‌లో మత్తుమందుల వ్యతిరేక చైతన్య సదస్సు



హసన్‌పర్తి, జూన్ 22(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా హసన్‌పర్తి మండలం సిద్ధాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మత్తుమందుల వ్యతిరేక అవగాహన సదస్సు, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో హసన్‌పర్తి సీఐ ఎ. మహేందర్ నేతృత్వంలో నిర్వహించారు.మత్తుమందుల వినియోగం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతాయని పేర్కొంటూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాజాన్ని మత్తుమందుల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం మత్తుమందుల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967

# మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలు చేస్తే తరిమి తరిమి కొడతాం

- గుంటూరు సతీష్ రెడ్డిని హెచ్చరించిన డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్

ములుగు జిల్లాలో అన్ని అమతులతోనే ఇసుక రవాణా జరుగుతుంది

గిరిజనుల అభివృద్ధియే లక్ష్యంగా ఇసుక సొసైటీలకు అనుమతుల ద్వారానే ఇసుక రవాణా

గుంటూరు సతీష్ రెడ్డి 12 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక దందా అన్నావు..?

- నాలుగు వేల కోట్ల అక్రమ సంపాదన అన్నావు .. దమ్ముంటే నిరూపిస్తావా..?

నీకు దమ్ముంటే రా మేడారం సమ్మక్క సారలమ్మ,మల్లూరు లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం,భద్రాద్రి రామాలయం ఎక్కడికి వస్తావో రా..

మేము బహిరంగ చర్చకు సిద్ధం,గుంటూరు సతీష్ రెడ్డి నువ్వు వస్తావా లేక మీ కేటీఆర్ వస్తాడా రండి..

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్స్ లో జరిగిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ విచ్చేసి మంత్రి సీతక్క గురించి అబద్ధపు,అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు గుంటూరు సతీష్ రెడ్డి,నీకు నిజంగా దమ్ముంటే బహిరంగ చర్చకు నేను సిద్ధం రేపు ఉదయం 11:00 గంటలకు మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో మాట్లాడుదాం రా అని బహిరంగ సవాల్ విసిరారు. ఈ సందర్భముగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ.. గుంటూరు నుండి బ్రతుకు దెరువు కోసం వచ్చిన ఏరువ సతీష్ రెడ్డి అనే అతను కావాలని సీతక్కను లక్ష్యంగా చేసుకొని,విష ప్రచారం చేస్తూ సీతక్క కీర్తిని, గౌరవాన్ని కూని చేయాలని చేస్తున్నాడని అన్నారు. ఖబర్ధార్ సతీష్ రెడ్డి నువ్వు నెలకోసారి లేదా రెండు నెలలకోసారి హైదరాబాద్ నుండి ములుగు వచ్చి గిరిజన ఆడబిడ్డ సీతక్క గారి మీద బురద చల్లాలని ప్రయత్నిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని, ములుగు గడ్డ మీద అడుగు పెట్టకుండా తరిమి తరిమి కొడతామని అన్నారు.ములుగు జిల్లాలో 12 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక అనుమతులు వచ్చాయని,నువ్వు మీ సార్ కేటీఆర్ అన్నారు కదా, బహిరంగ చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు కదా, నువ్వు విసిరిన సవాల్ నేను స్వీకరిస్తున్న దమ్ముంటే రేపు ఉదయం 11:00 గంటలకు తాడ్వాయి మండల మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి వస్తున్న దమ్ముంటే నువ్వు వస్తావో లేక మీ కేటీఆర్ సారుని పంపిస్తావో పంపించు,ఆధారాలతో అక్కడ తెచ్చుకుందాం రండి అని బహిరంగ సవాల్ విసిరారు. అలాగే మంత్రులు సీతక్క మరియు పొంగులేటి గురించి మాట్లాడే అర్హత స్థాయి నీది కాదు సతీష్ రెడ్డి అని ఎద్దేవ చేశారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ గురించి మాట్లాడినవ్ కదా సతీష్ రెడ్డి సీతమ్మ సాగర్ ప్రాజెక్టు షిల్టు తీయాలని అనుమతులు ఇచ్చిందే మీ బిఆర్ఎస్ ప్రభుత్వం అనే సంగతి మార్చినట్టున్నవ్, నీ ప్రభుత్వ హయాంలోనే షిల్టులకు అనుమతులు వచ్చాయని అన్నారు. అలాగే ఏ ప్రాజెక్టు కట్టిన షిల్టు తీసే ప్రాజెక్టు నిర్మిస్తారు అనే సోయి కూడా లేదా నీకు సతీష్ రెడ్డి అని అన్నారు.మంత్రి సీతక్క నిత్యం ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తి, ఒక్క నిమిషం కూడా ఖాళీ లేకుండా తన జీవితం మొత్తం ప్రజా సేవకే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి, కష్టం అన్న ప్రతి ఇంటి గడప తొక్కిన వ్యక్తి, సహాయం అని అడిగిన ప్రతి ఒక్కరికి తనకు తోచిన సహాయం చేసింది అలాంటి వ్యక్తి పైన కావాలని నువ్వు అసత్య ప్రచారాలు, అవినీతి ఆరోపణలు వేస్తే మాత్రం సహించేది లేదు, ములుగు గడ్డ మీద అడుగు పెట్టకుండా తరిమి కొడతాం అని హెచ్చరించారు. అసలు గుంటూరు నుండి ఇక్కడికి బ్రతుకుదెరువు కోసం వచ్చిన నీకు ఆ లక్సరి కార్లు ఎక్కడివి,సొంత ఇండ్లు ఎక్కడివి,ప్లాట్లు ఎక్కడి నుండి వచ్చాయో చెప్పు, నువ్వు ఎంత కష్టపడితే అవి వచ్చాయి చెప్పు అని అన్నారు.ఇంకోసారి మంత్రి సీతక్క గురించి తప్పుడు కూతలు కూస్తే నాలుక చీరుతం బిడ్డ అని హెచ్చరించారు. ఇగ కల్వకుంట్ల కవితమ్మ 200 కోట్ల ఇంట్లో ఉంటూ, అక్రమంగా సంపాదించిన డబ్బును ఏం చేయాలో తెలియని కవితమ్మ కూడా ఇవ్వాళ సీతక్క గారి గురించి మాట్లాడడం దారుణం అని, లిక్కర్ స్కాంలో జైలుకు వెళ్ళి వచ్చిన నువ్వు సీతక్క గారి గురించి మాట్లాడే దానివా కవితక్క అని, నీ స్థాయిని మరిచి సీతక్క గురించి మాట్లాడడం నీకు తగదు అన్నారు.అలాగే ములుగు జిల్లాలో 12 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక రవాణా,నాలుగు వేల కోట్ల అక్రమ సంపాదన అని మాట్లాడిన సతీష్ రెడ్డి నీకు నిజంగా దమ్ముంటే నువ్వు విసిరిన బహిరంగ సవాల్ నేను స్వీకరిస్తున్న రేపు ఉదయం మేడారం సన్నిధిలో నేను సిద్ధంగా ఉంటా దమ్ముంటే నువ్వు అక్కడికి ఆధారాలతో రా అని అన్నారు.నీ దగ్గర ఆధారాలు ఉంటే రేపు జరగబోయే బహిరంగ చర్చలో నిరూపించు అంతే కానీ సామాజిక మాధ్యమాల్లో ఎందుకు విషప్రచారం చేస్తున్నావు అని,ఇంకోసారి మా ఆడబిడ్డ సీతక్క గురించి మాట్లాడితే మా ములుగు ఆడబిడ్డలతో తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి తో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు,యూత్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## ఈజీఎస్ నిధులను బయ్యారం, జగ్గు తండా తదితర పంచాయతీలకు పెట్టకపోవడం పక్షపాత వైఖరికి నిదర్శనం

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు దీపికకు వినతిపత్రం



**బయ్యారం జూన్ 22 ప్రజా జ్యోతి** ంజిఎన్ఆర్ఇజిఎస్ లో కూలీలు చేసిన పనికి వచ్చిన మొత్తం వేతనాల్లో 40% వరకు సిసి రోడ్లు, కల్వర్టులకు కేటాయించే పథకంలో భాగంగా బయ్యారం మండలానికి రెండు కోట్ల 20 లక్షల నిధులు కేటాయించగా వాటిలో మేజర్ పంచాయతీ అయిన బయ్యారంతో పాటు జగ్గుతండ, నామాలపాడు, కాచనపల్లి తదితర గ్రామపంచాయతీలకు ఒక్క పని కూడా కేటాయించక పోవడం ఎమ్మెల్యే పక్షపాత వైఖరికి నిదర్శనమని సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ప్రతినిధి బృందం ఈ మేరకు బయ్యారం ఎంపీడీవో కు మెమోరాండం సమర్పించింది. తక్షణమే బయ్యారం పంచాయతీతో సహా వివిధ పంచాయతీల్లో చేసిన పనికి సరిపడా మెటీరియల్ కాంపోనెంటు నిధులను ఆయా పంచాయతీలలో సిసి రోడ్లకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తుడుం వీరభద్రం మాట్లాడుతూ బయ్యారం, జగ్గుతండ లలో రోజుకు 1100 మంది కూలీలు ఈజీఎస్ పనులకు వెళుతుంటారని, వారు చేసిన పనికి సంవత్సరానికి సుమారు కోటి రూపాయలు వేతనాలు వస్తాయని, వాటిలో కనీసం 60 లక్షలకు తగ్గకుండా ఈ పంచాయతీలకు కేటాయించాల్సి ఉంటుందన్నారు. కాగా ఎమ్మెల్యే వీటికి ఒక్క పని కూడా కేటాయించకుండా తమకు ఇష్టమైన పంచాయితీలకు మాత్రమే ఎక్కువ పనులు మళ్ళించారని విమర్శించారు. 100 మంది కూలీలు కూడా ఈజిఎస్ పనులకు వెళ్లని చిన్న పంచాయతీలలో మూడు,నాలుగు పనులను కేటాయించారని, ఇలాంటి పక్షపాత వైఖరి వలన ఎక్కువమందితో ఈజీఎస్ పనులు చేయించిన గ్రామపంచాయతీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులను ఏ ప్రాతిపదికన గ్రామపంచాయతీలకు కేటాయించారో ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఏకపక్షపాలన సాగిస్తున్నదని, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వీరభద్రం ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా కేటాయిస్తున్నారని, ఇప్పుడు ఈజీఎస్ పనులలో కూడా పక్షపాతంతో వ్యవహరిస్తూ ఇష్టమైన ప్రాంతాలకు నిధులు మళ్ళిస్తున్నారని ఆయన అన్నారు. కూలీలతో పనులు చేయించాలని ఒత్తిడి పెట్టే అధికారులు నిధులు కేటాయించే సందర్భంలో ఎందుకు మాట్లాడటం లేదని, పనులు చేసేది ఒకరైతే లాభపడేది మరొకరు అవుతున్నారని ఆయన అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ మెటీరియల్ కాంపోనెంట్ నిధుల కేటాయింపులు జరిగిన అన్యాయాన్ని ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సరిచేయాలని, బయ్యారం జగ్గు తండా తో సహా మినహాయించబడిన గ్రామపంచాయతీలు అన్నిటికీ అక్కడ జరిగిన పనుల ఆధారంగా నిధులు కేటాయించాలని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేతగాని రాకేష్, ఏపూరి వీరభద్రం, కొదుమూరి నాగేశ్వరరావు, బీరెడ్డి సంగయ్య, రెడ్డిమల్ల విశ్వనాథం, ఊకె శేషు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల ద్వారానే విత్తనాల విక్రయాలు అందుబాటు

**గాయపర్తి జూన్ 22 ప్రజా జ్యోతి** ప్రస్తుత వానాకాలం సాగు సీజన్ ప్రారంభమైన తరుణంలో రైతులకు వారి గ్రామాల చెంతనే నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వేదికల ద్వారానే విత్తనాలు విక్రయించేలా వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్నరాయపర్తి మండల పరిధిలోని రాయపర్తి రైతు వేదిక మంగళవారం (23.06.2026) నాడు ఉదయం ఘనంగా ప్రారంభించనున్నాము. రాయపర్తి రైతు వేదిక లో రేపు ఉదయం ఈ నూతన విధానానికి శ్రీకారం చుట్టనున్నారు. రైతులకు రకరకాల బ్రాండ్లు, నాణ్యమైన విత్తన రకాలు ఒకే చోట లభించేలా ప్రభుత్వ సమన్వయంతో వివిధ విత్తన డీలర్లు రైతు వేదిక ప్రాంగణంలోనే తమ ప్రత్యేక విక్రయ స్టాళ్లను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. దీనివల్ల ఒకే రైతు వేదిక వేదికగా బహుళ విత్తన డీలర్లు అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన రకాలను విక్రయిస్తారు. రాయపర్తి రైతు వేదిక లో మంగళవారం ప్రారంభమైన అనంతరం, ఎల్లుండి బుధవారం (24.06.2026) నుండి అన్ని మండలంలోని అన్ని రైతు వేదికలలో ఇదే విధానంలో పూర్తిస్థాయిలో విత్తన విక్రయాలు మొదలవుతాయి. రైతుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక విక్రయాల డ్రైవ్ బుధవారం నుండి ప్రారంభమై ఒక వారం రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుంది. రాయపర్తి మండల పరిధిలోని రైతాంగమంతా విత్తనాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా, మీ సమీపంలోని రైతు వేదికలకు వెళ్లి ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన స్టాళ్ల ద్వారా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేస్తున్నారు.

## కోదండరాం కి వినతి పత్రం.

ప్రొఫెసర్ కోదండ రామ్ అద్దంకి దయాకర్ల వినతి పత్రం సమర్పిస్తున్న కిన్నెర మల్లయ్య..

మండల ఉద్యమ నాయకులు..



**కురవి. జూన్,22,(ప్రజాజ్యోతి),** తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి పాల్గొనడా నికి వచ్చిన ప్రొఫెసర్ కోదండరాం అద్దంకి దయాకర్లకు కురవి మండల తరఫున కిన్నెర మల్లయ్య ఆదివారం వినతి పత్రం సమర్పించారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడిన వ్యక్తులను గుర్తించుటకై తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం మహబూబాబాద్జిల్లాలోని ఆర్సి కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కొరివి మండలానికి చెందిన కిన్నెర మల్లయ్య తెలంగాణ ఉద్యమ సమయంలో 2009 నుండి 14 వరకు జరిగిన కార్యక్రమాల్లో కురివిజేసి కన్వీనర్ గా డాక్టర్ రాపర్తి శ్రీనివాస్ అదేవిధంగా మండల కన్వీనర్ మేక సురేష్ రెడ్డి గారికి పేర్లను ఇప్పుడు పర్యవేక్షిస్తున్న కోదండరాం వారి పేర్లను పరీక్షించి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగింది.ఆయన వెంట అప్పటి తెలంగాణ ఉద్యమ నాయకులు చిన్నం బాస్కర్,బుక్క నాగరాజు, పలువ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరి స్కూల్ నిర్వహణ ఐసిడిఎస్ కు అప్పగించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు

ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా



**వెంకటాపురం జూన్ 22 (ప్రజాజ్యోతి) :** ప్రీ ప్రైమరి స్కూల్ నిర్వహణ ఐసిడిఎస్ కు అప్పగించాలని,దీనికి సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట అంగన్వాడి టీచర్లు,హెల్పర్లు ధర్నా నిర్వహించి ఆందోళన తెలిపారు.అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఐసిడిఎస్ స్కిం లో గత కొన్ని సంవత్సరాలనుండి అంగన్వాడీ టీచర్స్ అనేక సేవ,పోస్టికా ఆహారం అందించటంతో పాటు ప్రాథమిక విద్య అందించటం లాంటి అనేక కార్యక్రమాలు అంగన్వాడీ సిబ్బంది ఐసీడీస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పిల్లలకు 5 సంవత్సరాలు వచ్చేవరకు అంగన్వాడీ సెంటర్ లోనే విద్య నేర్పించాలని ఉన్న,3 నుండి 5 సంవత్సరాల విద్యార్థులను ప్రీ ప్రైమరి కొత్త సెంటర్ ఏర్పాటు చేసి అంగన్వాడీ పిల్లలను బలవంతంగా తీసుకు వెళ్ళాలని చూస్తున్నారని,ఇది ఎంతవరకు సరైంది కాదని అన్నారు.ఇప్పటికే ప్రీ ప్రైమరి సమస్యపై అనేక ఆందోళన చేస్తున్న అప్పటికి ప్రభుత్వం స్పందించటం లేదని కనుకనే ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మండల విద్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికైనా స్పందించక పోతే డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్వి రమణ,సదాలు,రత్నకుమారి,విజయ లక్ష్మి,హంసరెక,బేబీ,వసుందర,రామకృష్ణ,బిక్షవతి,స్వరూప,సీతారత్నం,తదితరలు ాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్ర ణకు సమన్వయంతో పని చేయాలి

నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ జూన్ 22 (ప్రజా జ్యోతి):** జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ, అక్రమ రవాణా నివారణకు సంబంధిత శాఖ లు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధి కారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ (ఎన్కార్డ్) సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ, అక్రమ రవాణా నివారణ, యువతలో అవగాహన కల్పించడం, విద్యాసంస్థల్లో చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగా న్ని అరికట్టేందుకు సంబంధి త శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని, అను మానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించా లని సూచించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా విస్తృత స్థాయి లో అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళా శాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "నిషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖలు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడం తో పాటు పురోగతి నివేదికల ను రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజమణి తదితర శాఖల అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు.
అనంతరం కలెక్టర్ చే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

## మాదకద్రవ్యాల పై ఎస్ఐ అవగాహన



**ఖానాపురం/జూన్:22 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం బుధరావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ఎస్ఐ రామ్మోహన్ మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియపరచారు. మానసిక, సామాజిక, శారీరిక అనర్థాలను కలిగించే గంజాయి తదితర మదకద్రవ్యాలు వినియోగించకుండా అప్రమంతంగా ఉండాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని విద్యార్థులను చైతన్య పరిచారు.

## ఎల్కతుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ముప్పు శ్రీనివాస్



**ఎల్కతుర్తి జూన్ 22 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పెంచికలపేట గ్రామానికి చెందిన ముప్పు శ్రీనివాస్ ను పార్టీ అధిష్టానం నియమించింది. సోమవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డి సి సి అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని వర్గాలను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నాయకులు కార్యకర్తల అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. భవిష్యత్తులో ఎల్కతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొన్నం అనూఫ్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.